మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
17వ వసంతంలోకి

మంగళవారం 12 డిసెంబరు 2023 | పేజీలు 8

# ఆక్రమణల కూల్చివేత

- క్రిష్టియన్‌పల్లి శివార్లో అధికారుల చర్యలు
- భూకబ్జాదారుల గుండెల్లో గుబులు
- కలెక్టర్ ఆదేశంతో రంగంలోకి రెవెన్యు శాఖ



**మహబూబ్‌నగర్ బ్యూరో, మేజర్ న్యూస్ :** మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ అండదండలు చూసుకొని ఎన్నికలకు ముందు కొంతమంది కబ్జా చేస్తుకున్న ప్రభుత్వ భూముల్లో అక్రమ నిర్మాణాలు చేపట్టగా సోమవారం రెవెన్యు అధికారులు ఉక్కుపాదం మోపారు. అధికారులు ఎన్నికల హడావుడిలో ఉంటే అక్రమార్కులు గుట్టుచప్పుడు కాకుండా తమ పనికానిచ్చారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మహబూబ్‌నగర్ అర్బన్ మండల పరిధిలోని క్రిష్టియన్ పల్లి రెవెన్యూ వార్డు పరిధిలో సర్వే నెం.523లో కొంత మంది ప్రభుత్వ భూములను స్వాచేసి వాటిలో నిర్మాణాలు చేపట్టారు. ఇప్పుడు ప్రభుత్వం మారడంతో జిల్లా కలెక్టర్ అక్రమాలపై ప్రత్యేక దృష్టి పెట్టినట్లు తెలుస్తుంది. ఈ నేపథ్యంలోనే అక్కడి ప్రజల ఫిర్యాదు మేరకు జిల్లా కలెక్టర్ ఆదేశాలు అందుకున్న రెవెన్యూ అధికారు రంగంలోకి దిగి కూల్చివేతల చర్యలు చేపట్టారు. పోలీసుల బందోబస్తు మధ్య క్రిష్టియాన్‌పల్లి శివార్లోని 523 సర్వే నెంబర్‌లో ప్రభుత్వ స్థలాల్లో నిర్మించిన ఇండ్లను గుర్తించి యంత్రాలు జేసిబిలతో కూల్చివేశారు. కొన్ని ఇండ్లు నేలమట్టం అయ్యాయి. అర్బన్ తహసిల్దార్ ఆధ్వర్యంలో రెవెన్యూ సిబ్బంది అక్కడికి వెళ్ళి కూల్చివేతలు చేపట్టడంతో అక్రమణ దారులకు, అధికారులకు మధ్య వాగ్వాదం చోటు చేసుకొంది. దీంతో కొద్దిసేపు ఉద్రిక్త వాతావరణం నెలకొంది. గతంలో కూడా ఎన్నోసార్లు హెచ్చరించిన అక్రమార్కులు పట్టించుకోకుండా నిర్లంక్షంగా వ్యవహరించడం వల్ల కలెక్టర్ ఆదేశాలతో

మిగతా 2లో



# దహించిన పగ



- దక్కని గౌరవప్రద రిటైర్మెంట్
- తన ఖ్యాతిని తానే చెరుపుకున్న నాగం

**ఒక్క** ఐడియా మీ జీవితాన్ని మార్చేస్తుంది. అడుగు జాగ్రత్తగా వేయకపోతే ఆకాశం నుండి అధః పాతాళానికి... జీవిత పాఠంనుండి వచ్చిన ఈ సామెతలను ఈ తరంవారికి ప్రాక్టికల్‌గా చూసే అవకాశం కల్పించింది ఇటీవలి నాగర్‌కర్నూల్ అసెంబ్లీఎన్నిక .సామాన్య డాక్టర్‌గా ప్రాక్టీస్ చేస్తూ రాజకీయ జీవితంలో ఎంతో ఎత్తుకు ఎదిగి గౌరవ ప్రదమైన రిటైర్మెంట్ కోరుకున్న మాజీ మంత్రినాగంజనార్ధన్ రెడ్డి వేసిన తప్పటడుగు ఆయన జీవితంలో సంపాదించుకున్న పేరుప్రఖ్యాతులు ఉన్నత స్థానంనుండి ఒక్క సారిగా కిందికితోసేసింది. నాగర్‌కర్నూల్ అంటే నాగం అన్న రీతిలో, తెలుగు దేశం హయాంలో పార్టీలో ప్రభుత్వంలో నం.2గాఎదిగిన ఆయన రాజకీయ చరమాంకంలో పరాభవం తప్పని స్థితికి పరిస్థితిని తనకు తానే చేజార్చుకున్నారు. హితులు సన్నిహితులు చెప్పిన మాటలు పెడచెవిన పెట్టి రాజకీయపోరులో రగిలిన పగలో తనకు తానే ఆత్మాహుతికి పాల్పడ్డాడన్న అభిప్రాయం రాజకీయవర్గాలతోపాటు సామాన్యుల్లో కూడా వ్యక్త మవుతున్నది.

– నాగర్‌కర్నూల్ ప్రతినిది, మేజర్‌న్యూస్

**సుదీర్ఘరాజకీయ చరిత్రకుచెదలు..**

సుదీర్ఘకాలం పాటు నాగర్‌కర్నూల్ శాసన సభ్యుడిగా, మంత్రిగాపనిచేసిన నాగం జనార్ధన్‌రెడ్డి నియోజకవర్గంలో పూర్తి స్థాయిలో పట్టు సాదించారు. ఉస్మానియా క్యాంపస్‌లో దాడి తర్వాత తెలంగాణా కోసం టిడిపి అధినేతతో విభేదించి పార్టీకి ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి తన రాజీనామా ఆమోదంకోసం కూడా అసెంబ్లీలో బైఠాయించి ఆమో దింపజేసుకోవడం ఆయనపట్టుదలకు నిదర్శనం గా పేర్కొనవచ్చు. ఆతర్వాత తెలం గాణా నగారా స్థాపించి తెలంగాణా కోసం బలిదానాలు వద్దు కొట్లాడి తెచ్చుకుం దామంటూ భరోసా యాత్ర నిర్వహించారు. తిరిగి స్వతంత్రుడిగా పోటీ చేసి గెలుపొందాడు. తెలంగాణా రాష్ట్రంఏర్పాటుకోసం బిజెపిలో చేరాడు. రాష్ట్రం ఏర్పాటు తర్వాత కెసిఆర్ అవినీతిపై ఒంటరి పోరాటం ప్రారంభించి కోర్టులో కేసులు వేశాడు. ఇదే క్రమంలో బిజెపిలో సైతం ఆయనకు గౌరవ ప్రద స్థానం ఇస్తూ మహబూబ్‌నగర్ ఎంపిగా ఆయనకు

మిగతా 2లో

# మాట తప్పని, మడమ తిప్పని కాంగ్రెస్ ప్రభుత్వం

- ఎమ్మెల్యే తూడీ మేఘా రెడ్డి
- కానాయిపల్లి శివాలయంలో ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్యే
- ఉచిత బస్సు ప్రయాణం, ఆరోగ్య శ్రీ ని ప్రారంభించిన ఎమ్మెల్యే
- వనపర్తిలో బైక్ నడుపుతూ ర్యాలీలో పాల్గొన్న ఎమ్మెల్యే



**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** ప్రజా అభివృద్ధి, సంక్షేమంలో మాట తప్పని మడమతిప్పనిది కాంగ్రెస్ ప్రభుత్వం అనీ వనపర్తి ఎమ్మెల్యే తూడీ మేఘా రెడ్డి అన్నారు. సోమవారం వనపర్తి జిల్లా రాజపేట గ్రామం,నాగవరం లో మహాలక్ష్మి పథకం ను ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి ప్రారంభించారు. రాజపేట నుంచి నాగవరం వరకు మహిళలతో కలిసి బస్సు ప్రయాణం చేశారు. వనపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యేగా ప్రమాణ స్వీకారానంతరం మొదటిసారిగా వనపర్తి కి ఎమ్మెల్యే తూడి మేగారెడ్డి వచ్చారు. వనపర్తి కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు చీర్ల చందర్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ శ్రేణులు,నాయకులు,కార్యకర్తలు ఘనంగా ఎమ్మెల్యే మేఘారెడ్డి ని

మిగతా 2లో

# నలుగురు కార్పోరేషన్ చైర్మన్ల పదవులు తొలగింపు

- ప్రభుత్వం జివో జారి



**మహబూబ్‌నగర్ బ్యూరో, మేజర్‌న్యూస్ :** టిఆర్‌యస్ ప్రభుత్వానికి విధేయతగా ఉండి రాష్ట్ర స్థాయి కార్పో రేషన్ చైర్మన్ పదవులు పొందిన ఉమ్మడి మహబూ బ్‌నగర్ జిల్లాకు చెందిన నలుగురు చైర్మన్ల పదవులు ఊడాయి. నామినేటేడ్ పదవుల్లో కొనసాగుతున్న మొత్తం 54 మంది చైర్మన్లలో మహబూబ్‌నగర్ జిల్లాకు చెందిన నలుగురు కార్పోరేషన్ చైర్మన్లను పదవి కోల్పోయారు. ఈ మేరకు ప్రభుత్వం చైర్మన్ల పదవులను రద్దుచేస్తూ జీవో జారీ చేయడంతో ఎట్టకేలకు వారు పదవుల నుండి తొలగిపోయారు. తెలంగాణ స్టేట్ వేర్ హౌసింగ్ కార్పోరేషన్ చైర్మన్ రజిని సాయిచంద్, తెలంగాణ రాష్ట్ర సహకార వినియోగదారుల ఫెడరేషన్ చైర్మన్ గట్టు తిమ్మప్ప, తెలంగాణ స్టేట్ స్పోర్ట్ అథారిటీ చైర్మన్ అంజనేయ గౌడ్,

మిగతా 2లో

మార్చి నాటికి ప్రజలకు

# 300 పడకల ఆసుపత్రి సేవలు

- ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి
- 300 పడకల ఆసుపత్రి నిర్మాణం పనులను పరిశీలన

**గద్వాల మేజర్ న్యూస్ :** వచ్చే ఏడాది మార్చి నాటికి 300 పడకల ఆసుపత్రి గద్వాల ప్రజలకు అన్ని రకాల వైద్య సేవలు అందుబాటులోకి తీసుకొస్తామని ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి అన్నారు. సోమవారం గద్వాల జిల్లా కేంద్రంలోని దౌదర్ పల్లి సమీపంలో నిర్మిస్తున్న 300 పడకల ఆసుపత్రి పనులను ఎమ్మెల్యే పరిశీలించారు. ఈ సందర్భంగా పనుల పురోగతిపై కాంట్రాక్టర్ తో ఆరా తీశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రి హరీష్ రావు సహకారంతో రూ. 39 కోట్ల తో గద్వాల ప్రాంతంలో 300 పడకల ఆసుపత్రి నిర్మాణం పనులు చేపట్టడం జరిగిందని తెలిపారు. ఆసుపత్రి పనులు సుమారు 90% పూర్తి కావడం జరిగిందని, మిగతా పనులను ఇటీవల ఏర్పాటైన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజ నర్సింహా సహకారంతో వచ్చే ఏడాది మార్చి వరకు పూర్తి చేసి గద్వాల ప్రజలకు అన్ని రకాల వైద్య సేవలు అందుబాటులోకి తీసుకొస్తామని పేర్కొన్నారు. గద్వాల నియోజకవర్గం ప్రజల ఆశీర్వాదంతో మరొక్కసారి అభివృద్ధి ధ్యేయంగా పని చేస్తానని, గద్వాల నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చెందే విధంగా నా వంతు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బిఎస్ కేశవ్, ఎంపీపీ ప్రతాప్ గౌడ్, వైస్ చైర్మన్ బాబర్,



మిగతా 2లో

సూర్య
www.suryaa.com

మంగళవారం
12 డిసెంబరు 2023

## ఆక్రమణల కూల్చివేత

(మొదటి పేజీ తరువాయి)

చేసేదేమి లేక అధికారులు పైన పేర్కొన్న చర్యలకు దిగారు. ఇదిలా ఉండగా ఎక్కడ కూడా ప్రభుత్వ భూముల్లో ఒక్క ఇంచు కూడా అన్యేక్రాంతం కారాదని అధికారులు ప్రభుత్వ భూములను కాపాడాలి స్థానిక యంఎల్ఏ యెన్నెం శ్రీనివాస్ రెడ్డి కోరారు.

## నలుగురు కార్పోరేషన్ చైర్మన్ల పదవులు తొలగింపు

(మొదటి పేజీ తరువాయి)

తెలంగాణ స్టేట్ మైనార్టీ ఫైనాన్స్ కార్పోరేషన్ చైర్మన్ ఇంతియాజ్ ఇసాక్ పదవులు కోల్పోయారు. టిఆర్‌యస్ ప్రభుత్వంలో మంత్రులు, యంఎల్ఏలకు విధేయతగా ఉండి నామినేటేడ్ పోస్టులు దక్కించుకున్న వీరంతా ఇప్పుడు పోస్టుల్లో లేరు. మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్, మాజీ మంత్రులు కెటి రామారావు, శ్రీనివాస్ గౌడ్, నిరంజన్ రెడ్డిల సహకారంతో ఉమ్మడి జిల్లాకు చెందిన వీరు వివిధ మార్గాల ద్వారా రాష్ట్రస్థాయి కార్పోరేషన్ చైర్మన్ పదవులు పొందారు.

## మాట తప్పని, మడమ తిప్పని కాంగ్రెస్ ప్రభుత్వం

(మొదటి పేజీ తరువాయి)

సన్మానించి స్వాగతం పలికారు. మోటర్ సైకిల్ లతో పుర వీధులలో బైక్ ర్యాలీ నిర్వహించారు.వనపర్తి జిల్లా కేంద్రంలోనీప్రభుత్వ ఆసుపత్రిలో ఎమ్మెల్యే తూడీ మేఘా రెడ్డి ఆరోగ్య శ్రీ పథకంను ప్రారంభించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి అధికారం లోకి వచ్చిన 48 గంటలలో ఆరు గ్యారెంటీల్లో రెండు అమలు చేసి ప్రారంభించిందన్నారు. మహిళలకు ఆర్థిక భారం తగ్గించేందుకు ఆర్టీసీ బస్సులలో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించిందన్నారు.పేద ప్రజల కు ఉచితంగా ప్రభుత్వ ఆసుపత్రులలో కార్పొరేట్ వైద్యం అందించాలని కాంగ్రెస్ ప్రభుత్వం సహాయం 5 లక్షల నుంచి పది లక్షలకు పెంచిందన్నారు. ఈ కార్యక్రమంలో వనపర్తి మండల ఎంపీపీ కిచ్చారెడ్డి, కాంగ్రెస్ నాయకులు రహీం,సతీష్, మాజీ జెడ్పిటిసి సభ్యులు వెంకటయ్య యాదవ్, కౌన్సిలర్లు వెంకటేష్, బ్రహ్మ చారి, వీభూది నారాయణ, నాయకులు శ్రీనివాస్ గౌడు, నాగవరం మధుగౌడ్, డాక్టర్ లతీష్, కదిరే రాములు యాదవ్, కోట్ల రవి, ఎస్ ఎల్ ఎన్ రమేష్ శెట్టి, కాంగ్రెస్ సోషల్ మీడియా జిల్లా కన్వీనర్ వెంకటేష్, మండ్ల దేవన్న నాయుడు, నసీర్,తదితరులు పాల్గొన్నారు.

## మార్చి నాటికి ప్రజలకు 300 పడకల ఆసుపత్రి సేవలు

(మొదటి పేజీ తరువాయి)

కౌన్సిలర్స్ దౌలు, నరహరి శ్రీనివాసులు నాగిరెడ్డి, శ్రీను, నరహరి గౌడు, కృష్ణ, గద్వాల టౌన్ పార్టీ అధ్యక్షులు గోవిందు, ఉపాధ్యక్షులు ధర్మ నాయుడు, వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ సురేష్ నాయక్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు రమేష్ నాయుడు, కోటేష్, నాగులు యాదవ్, సతీష్, రిజ్వాన్, కురుమన్న, బంగి సుదర్శన్, మోబీన్, గంజి పేట రాజు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## శ్రీ పడమటి ఆంజనేయ స్వామి జాతరకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలి

### : ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి



**మక్తల్ రూరల్ మేజర్ న్యూస్ :** మక్తల్ మండల కేంద్రంలో ఈ నెల 24 నుండి ప్రారంభమయ్యే శ్రీ పడమటి ఆంజనేయ స్వామి జాతర ఉత్సవాల సందర్భంగా వివిధ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం స్థానిక ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి నిర్వహించి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు ఎమ్మెల్యే మండలంకు రాక

### - కావలి నరహరి ముదిరాజ్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు

**ధన్వాడ మేజర్ న్యూస్ :** నారాయణపేట శాసనసభ్యులు డాక్టర్ చిట్టెం పర్ణిక రెడ్డి ఉదయం 09.00 గంటలకు తమ ఇంటి దైవము చిన్న రాజమూర్ ఆంజనేయ స్వామి దర్శనార్థం విచ్చేయుచున్నారు.తరువాత ఉదయం 11.00 గంటలకు రాంకిష్టయ్య పల్లి లో శ్రీ అయ్యప్ప మహా పడిపూజ కు హాజరై తిరిగి సాయంత్రం 06.00 ,గంటలకు యంనోనిపల్లి గ్రామములో జరిగే శ్రీ ఉమామహేశ్వర జాతర మహోత్సవమునకు విచ్చేయుచున్నారు.కావున కాంగ్రెస్ పార్టీ సోదరులందరు ఇట్టి కార్యక్రమములను విజయవంతం చేయగలరని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కావలి నరహరి ముదిరాజ్ తెలిపారు.

## దహించిన పగ

(మొదటి పేజీ తరువాయి)



నిన్ను నమ్మి నేను నన్ను నమ్మి నీవు నిండా మునిగాం(సెలవు)

నాగర్‌కర్నూల్ అసెంబ్లీటిక్కెట్టు కుమారుడు డా.శశిధర్ రెడ్డికి ఇచ్చారు. రెండు చోట్ల ఓడిపోవడమేగాక అదే ఆయన రాజకీయ పతనానికి నాంది పల్కిన ట్లు అయింది. అప్పటి వరకు కొనసాగుతున్న నాగం కూచకుళ్ల రాజకీయపోరులో పిల్లిపోరు కోతి తీర్చినట్లు నాగర్‌కర్నూల్ నియోజకవర్గంలో ఇద్దరిని ఓడించి ఎమ్మెల్యేగా గెలుపొందిన మర్రిజనార్ధన్‌రెడ్డి తిరుగులేని నాయకుడై కూర్చున్నాడు.బిజెపిలో ఉండగా రాజకీయంగా మర్రిని ఎదుర్కొనేందుకు స్థానికసంస్థల ఎన్నికల్లో బద్ద శత్రువులైన నాగం కూచకుళ్లలు కొంత అవగాహనతో ఇచ్చిపుచ్చుకునేలా వ్యవహరించి మంచిఫలితాలను సాదించారు. ఆతర్వాత బిజెపిలో పొసగక పార్టీకి రాజీనామా చేసిన నాగం వయస్సు మీద పడటం పదవులకు దూరంగా ఉండటంతో ఎలాగైనా ఒక్కసారి ఎమ్మెల్యేగా గెలుపొంది గౌరవ ప్రదమైన రిటైర్మెంట్ కోరుకుంటున్నట్లు పలుసార్లు ప్రెస్‌మీట్‌లలో చెపుతూ వచ్చారు.అందుకు అనుగుణంగా ఎన్నికల వేళ కాంగ్రెస్‌పార్టీలో చేరి నాగర్‌కర్నూల్ అసెంబ్లీ టిక్కెట్టు తెచ్చుకున్నాడు. దీంతో అప్పటికే రాజకీయ శత్రువులుగా ఉన్న కూచకుళ్ల కాంగ్రెస్ పార్టీకి రాజీనామాచేసి బేషరతుగా బిఆర్ఎస్‌కు మద్దతు ఇచ్చి నాగంను ఓడించాడు.ఓడిన నాగం కాంగ్రెస్ పార్టీలోనే ఎన్నికలవరకూ కొనసాగుతూ వచ్చారు. కరోనాతో సమయంలో కొంత కాలం , అనారోగ్యంతో మరికొంతకాలం కెసిఆర్‌అవినీతిపై వేసిన కేసులకు సంబందించి ఇంకొంత కాలం సమయం వెచ్చించడంతో ప్రజల మధ్య తిరగలేకపోవడంతో క్రమంగా ప్రజలకు దూరం అవుతూ వచ్చాడు. ఈ సమయాన్ని మర్రి తనకు సానుకూలంగా మల్చుకునేందుకు సామదాన బేద దండోపాయాలను ప్రయోగించి కాంగ్రెస్‌పార్టీని నిర్వీర్యం చేశారు.దానికితోడు నాగం తన పాత ధోరణిలోనే అంతకు ముందు ఉన్న కాంగ్రెస్ క్యాడర్‌తో సఖ్యత లేకపోవడం కేవలం ఓ నలుగురు వ్యక్తులపైనే ఆధారపడి రాజకీయాలు చేయడం ఆయనకు తీవ్ర నష్టంకల్గించింది. రేవంత్ రెడ్డి పిసిసి అద్యక్షుడు అయిన తర్వాత పార్టీలో యువరక్తం కొత్త ఉత్సాహం నెలకొన్నా వారిని అందిపుచ్చుకోవడంలో నాగం విఫలమయ్యారు. ఈక్రమంలోనే తానున్న బిఆర్ఎస్‌లో పొసగని కూచకుళ్ల తిరిగి తనకొడుకును పరోక్ష రాజకీయాల్లోకి దింపి ప్రజల్లో ఇమేజ్ సంపాదించుకోవడంలో సఫలమయ్యాడు. కాంగ్రెస్ టిక్కెట్టు కోసం చేసిన ప్రయత్నంలో తిరిగినాగంకూచకుళ్ల మద్యపోటీనెలకొంది. సర్వేలలో నాగం ఆయన కుమారుడి కన్నా కూచకుళ్ల కుమారుడు డా.రాజేష్‌రెడ్డి ముందుండి టిక్కెట్ తెచ్చుకోవడంలో సఫలీకృతుడయ్యాడు. అప్పటికే బిఆర్ఎస్ పాలనతో పాటు స్థానిక ఎమ్మెల్యే మర్రిఆయన అనుచరుల అరాచకాలతో విసిగిన జనం కూచకుళ్ల నాగం ఒక్కటైతే సులభంగా మర్రిని ఓడించవచ్చన్న అభిప్రాయానికి వచ్చారు. ఈ క్రమంలోనే నాగంకు కాంగ్రెస్ గౌరవప్రదమైన స్థానంకల్పించాలని నాగం కూచకుళ్లకు సహకరించి అరాచకపాలనకు అంతం పలకాలన్న అభిప్రాయానికి అధిస్టానం అంగీకారంతెల్పినా నాగంమాత్రంససేమిరా అనడంతో ప్రతిస్టంభన ఏర్పడింది.

**పరాచకాలతోమొదలై పార్టీలో చేరేదాకా..**

నాగం కూచకుళ్లమద్య ఉన్న వైరంతో రెండవసారి ఎన్నికల్లో సునాయసంగా లబ్దిపొందినమర్రి తిరిగి వారిద్దరి మధ్య చిచ్చుపెట్టి మరోసారి లాభంపొందాలనుకున్న ప్లాన్ పక్కాగా అమలుచేశారు. నాగంవద్ద తనకోవర్టులను ఉంచి నాగంలో సహజంగా ఉన్న పట్టుదలకు ఆజ్యంపోసాడన్న అభిప్రాయం సర్వత్రానెలకొంది. ఒకవైపు నాగాన్ని అనరానిమాటలు అంటూనే మరోవైపు నాగంను మొగోడివైతే కాంగ్రెస్ టిక్కెట్టుతెచ్చుకుని తనతో పోటీచేసి గెలుపొందాలని ఛాలెంజ్‌లు విసరడం, వ్యక్తి గతంగాదూషిస్తూ రెచ్చగొట్టాడు. బజారులో కల్సినప్పుడునాగం అనుచరలతో పెద్దమనిషిని టిక్కెట్టు తెచ్చుకోమను మంత్రిని చేద్దాం అంటూ పరాచకాలు ఆడుతూనే రెచ్చగొట్టే యత్నంచేసాడు. మర్రి ఓడితేనే కదా నాగం గెలిచేది అంటే మర్రి తన ఓటమినితానే కోరుకోవడం అది జరిగిపోవడం కూడాఅయింది. కాంగ్రెస్ టిక్కెట్టు దక్కని నాగం పార్టీలోనే ఉండాలని గెలుపుకోసం కృషిచేయాలంటూ ఆయన అనుచరవర్గం చేసిన వత్తిడులను కాదని దశాబ్దకాలంగా దూషిస్తూ కోర్టులో కేసులు వేస్తూ వచ్చిన కెసిఆర్ ,మర్రిల చెంత చేరడం ఆయన రాజకీయచరమాంకానికి తానే కారణమయ్యాడు. పైగా ఈ ఎన్నికల్లో కూచకుళ్ల దామోదర్‌రెడ్డిని ఆయన కుమారుడు రాజేష్ రెడ్డిలను తీవ్రంగా దూషించడం ఓటమికి తన శాయా శక్తులను కేంద్రీకరించడం కాంగ్రెస్ కార్యకర్తల్లో నాగం పై ఉన్నసానుభూతిని కోల్పోయేలా చేసింది. ఇప్పుడు తాను మద్దతు పల్కిన కెసిఆర్,మర్రి ఇరువురు ఓటమి పాలుకాగా చివరికి గౌరవ ప్రదమైన రిటైర్మెంట్‌కాదు కదా సానుబూతికి కూడా నోచుకోలేని పరిస్థితి నాగం జనార్ధన్‌రెడ్డికి ఏర్పడింది. ఒకనాటి తిరుగులేని ప్రజానాయకుడు నాగంజనార్ధన్ రెడ్డి అత్యున్నత స్థాయినుండి అధ: పాతాళానికి పడిపోవడం ఆయన అభిమానుల్లోనే గాక ఆయనను తెల్సిన ప్రతిఒక్కరిలో ఆవేదన కల్గిస్తున్నది.

## పేదలకు మెరుగైన వైద్యం అందించడమే ప్రభుత్వ లక్ష్యం

### - ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** పేదలకు మెరుగైన వైద్యం అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని స్థానిక ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకాన్ని ఐదు లక్షల నుండి పది లక్షలకు పెంచడం జరిగింది, సోమవారం కల్వకుర్తి ప్రభుత్వ ఆసుపత్రిలో రాజీవ్ ఆరోగ్య శ్రీ పథకాన్ని ఎమ్మెల్యే నారాయణ రెడ్డి టిపీసీసీ ఉపాధ్యక్షులు, మాజీ ఎంపీ డాక్టర్ మల్లు రవి, జడ్పీ వైస్ చైర్మన్ బాలాసింగ్ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కసిరెడ్డి మాట్లాడుతూ పేదలకు కార్పొరేట్ స్థాయి వైద్యం అందించడమే తెలంగాణ ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే పేర్కొన్నారు, కల్వకుర్తిలో వైద్య అధికారుల పని తీరు మెరుగుగానే ఉందని, రాత్రి వేళలో కూడా అందుబాటులో ఉండాలని సూచించారు. తమది మాటల ప్రభుత్వం కాదని చేతల ప్రభుత్వమని స్పష్టం చేశారు. సీఎం రేవంత్ రెడ్డి అన్ని వర్గాల ప్రజల సంక్షేమానికి కృషి చేస్తున్నారని తెలిపారు, ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు 6 గ్యారంటీలలో ఇప్పటికే రెండు గ్యారెంటీలు అమలు చేసినట్లు చెప్పారు, మిగతా నాలుగు గ్యారంటీలను వంద రోజులలో పూర్తి చేస్తామన్నారు. ఈ సందర్భంగా వైద్యులు, సిబ్బంది ఎమ్మెల్యేను శాలువా పూలమాలతో ఘనంగా సత్కరించారు. అదేవిధంగా రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం ప్రారంభం పై మున్సిపల్ చైర్మన్ సత్యం అసహనం వ్యక్తం చేయగా కాంగ్రెస్ పార్టీ నాయకులు సత్యం తీరుపై అభ్యంతరం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్దపెటున నినాదాలు చేయడంతో అక్కడ కొద్దిసేపు గందరగోళ పరిస్థితి నెలకొన్నది. కార్యక్రమంలో డిసి హెచ్ ఎస్ రమేష్ చంద్ర, ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ శివరాం, జడ్పిటిసి భరత్ ప్రసాద్, ఎంపీపీ మనోహర, మున్సిపల్ చైర్మన్ సత్యం, నాయకులు ఆనంద్ కుమార్, అశోక్ రెడ్డి, విజయ్ కుమార్ రెడ్డి, మిరియాల శ్రీనివాస్ రెడ్డి, సంజీవ్ కుమార్ యాదవ్, భూపతి రెడ్డి, శ్రీధర్ రెడ్డి, చిన్న రాంరెడ్డి, బొమ్ము ఆంజనేయులు, రామకృష్ణ, శ్రీకాంత్ రెడ్డి, జగన్, ఏజాస్, సతీష్, పాండు రంగారెడ్డి, సింహారెడ్డి, హనుమ నాయక్, బాలునాయక్, సంతు యాదవ్, పడకంటి వెంకటేష్, దున్న సురేష్, తదితరులు ఉన్నారు.

## రాజవంశీయులను కలిసిన ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి





**ఆత్మకూర్ మేజర్ న్యూస్ :** మక్తల్ నియోజకవర్గం శాసనసభ సభ్యులు వాకిటి శ్రీహరి రాజవంశస్థులైన అమ్మపురం దొర రాజా శ్రీరాం భూపాల్ ను సోమవారం ఆయన స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలిశారు. మక్తల్ నియోజకవర్గం నుండి మొదటిసారి వాకిటి శ్రీహరి ఎమ్మెల్యేగా గెలుపొందడంతో ఆయన అనుచరులు, కాంగ్రెస్ నాయకులతో రాజా శ్రీరాం భూపాల్ ను కలిశారు. ఈ సందర్భంగా అమరచింత కాంగ్రెస్ నాయకులు మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి కేశం నాగరాజు గౌడ్ లను పూలమాలలు వేసి శాలువాలు కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ అధికార ప్రతినిధి గీత సెల్ డిపార్ట్మెంట్ చైర్మన్ నాగరాజ్ గౌడ్ మొత్తం యోజన కాంగ్రెస్ అధ్యక్షులు తులసి రాజు యాదవ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆయుబ్ ఖాన్ ఆత్మకూరు మండలం అధ్యక్షులు పరమేష్ అమరచింత మండల అధ్యక్షులు మహేందర్ రెడ్డి నర్వ మండల అధ్యక్షులు చెన్నయ్య సాగర్ మక్తల్ మండల అధ్యక్షులు రవి, మొత్తం టౌన్ అధ్యక్షులు గోవర్ధన్ అమరచింత టౌన్ అధ్యక్షులు అరుణ్ కుమార్ ఆత్మకూరు మాజీ మండల అధ్యక్షులు రహమతుల్లా పలువురి నాయకులు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేకు సన్మానం చేసిన కాంగ్రెస్ నాయకులు



**కోయిలకొండ మేజర్ న్యూస్:** నారాయణ పేట ఎమ్మెల్యే పర్ణిక రెడ్డి నీ కోయిలకొండ మండలంలో ఉన్న రాజు నాయక్ తాండకు చెందిన కాంగ్రెస్ పార్టీ గిరిజన నాయకులు కలిసి శాలువాలతో ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ గిరిజన సంక్షేమం కోసం కృషి చేస్తుందని ఆమె తెలిపారు. నాపై నమ్మకం ఉంచి ఓటు వేసి గెలిపించినందుకు ప్రజల కు రుణపడి ఉంటాను అని ఎమ్మెల్యే తెలిపారు. అదేవిధంగా నారాయణపేట నియోజకవర్గం ఎమ్మెల్యేగా ఎన్నికైనందుకు ఎమ్మెల్యే పర్ణిక రెడ్డిని గిరిజనులు అభినందించారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రాము నాయక్, మాజీ సర్పంచ్ లక్ష్మణ్ నాయక్, రిటైర్డ్ ఎస్సై హనుమంతు నాయక్, తదితరులు పాల్గొన్నారు.

## పుట్టపల్లి శివాలయంలో శివలింగానికి అభిషేకాలు



**కౌకుంట్ల మేజర్ న్యూస్ :** కౌకుంట్ల మండలం పుట్టపల్లి గ్రామంలో స్థానిక శివాలయములో కార్తీక మాసం చివరి సోమవారం సందర్భంగా శివాలయంలో శివలింగానికి పంచామృతాలతో మహన్యాస రుద్రాభిషేకము మరియు రుద్రం నమకం చమకం శివాష్టకము లింగాష్టకము బిల్వాష్టకములతో అత్యంత వైభవంగా శివలింగానికి అభిషేకములు భక్తాదులు నిర్వహించారు. ప్రతిరోజు కార్తీక మాసం శివాలయంలో అఖండ దీపారాధన మరియు భజన కార్యక్రమం నిర్వహించారు. పూజా కార్యక్రమంలో గ్రామ భక్తాదులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో గోపన్ పల్లి మఠం సురేష్ స్వామి తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలను సందర్శించిన మండల విద్యాధికారి



**ఉట్కూర్ మేజర్ న్యూస్ :** ఉట్కూర్ మండలం కేంద్రం లో సోమవారం నాడు మండల విద్యాధికారి వెంకటయ్య నేడు, యం,పి, యూ,పి, యస్, నిడుగుర్తి పాఠశాలను సందర్శిం చడం జరిగింది. తరగతిలో విద్యార్థుల స్థాయిలను పరీక్షించి సంతృప్తి చెందడం జరిగింది. ఉపాధ్యాయులు అందరూ తప్పనిసరిగా యఫ్,ఆర్, యస్, లో నే హాజరు తీసుకోవాలని రాని విద్యార్థుల హాజరుకై కాల్ సెంటర్ కి ఫోన్ చేసి సలహాలు తీసుకోవాలని సూచించారు. అలాగే పాఠ్యపుస్తకాలను,వర్క్ షిట్ లను రెండిటిని సమర్థవంతంగా కొనసాగించాలని వారాంతంలో విద్యార్థులకు పరీక్షలు నిర్వహించి ఎప్పటికప్పుడు మూల్యాంకనం చేసి సంతకాలు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి వెంకటయ్య పాఠశాల ప్రధానోపాధ్యాయులు లక్ష్మారెడ్డి ఉపాధ్యాయులు పద్మ, సునీత, వెంకటప్ప, సుజాత, సలాం, లియాకత్, శ్రీనివాస్, ఆంజనేయులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి జడ్చర్ల నియోజకవర్గం ఎంఎల్ఏ అనిరుద్ రెడ్డి ఆర్థిక సాయం



**నవాబ్ పేట మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని రేకుల చౌడపూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్త కట్కే భాస్కర్ కట్కే గోపాల్ వెంకటేష్ అమ్మ కటికే రాంబాయి అనారోగ్యంతో మరణించిన విషయం తెలుసుకొని జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి నవపేట్ మండల్ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి దృశ్యంత్ రెడ్డి గారికి తెలియజేయడంతో తమ వంతు సహాయంగా రేకులచౌడాపూర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు మృతురాలి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపి 5000 రూపాయలను అందజేశారు ఈ కార్యక్రమంలో రేకుల చౌడాపూర్ గ్రామ అధ్యక్షుడు సత్యం గౌడ్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ రఘువీర్ శర్మ చేగురి శ్రీనివాసులు రమేష్ గౌడ్ బాల్ రాజ్ గౌడ్ గొర్ల రాఘవులు గోపాల్ గౌడ్ గోనెల కృష్ణ అనంత రాములు గౌడ్ చేగూరి యాదగిరి సురేష్ గౌడ్ వడ్డే వంశీ ఉరాటి యాదయ్య కుమారి నర్సింలు వడ్డే మొగులయ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# దళిత హక్కులు,మహిళా హక్కులు, మానవ హక్కులే

## - టీవీవీయు రాష్ట్ర ఉపాధ్యక్షురాలు విజయలక్ష్మీ



**నవాబ్ పేట మేజర్ న్యూస్ :** దళిత హక్కులు మానవ హక్కులే అని తెలంగాణ వ్యవసాయ వృత్తిదారుల యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు విజయలక్ష్మీ అన్నారు. నవాబ్ పేట మండల కేంద్రంలోని తహశీల్దార్ మల్లికార్జున రావుకు మహిళా, దళిత హక్కుల పరిరక్షణ కోసం సంబంధించిన డిమాండ్ల పరిష్కరించేందుకు కృషి చేయాలని వినతి పత్రాన్ని సమర్పించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళా ప్రసూతి ప్రయోజనం నెలకు పదివేల చొప్పున 6 నెలలకు 60000/ఇవ్వాలి అనిఅన్నారు.టీవీవీయూఆధ్వర్యంలో 10 డిసెంబర్ న అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవం పురస్కరించుకొని రాష్ట్రంలో వివిధ జిల్లాల్లో వ్యవసాయ కూలీలతో మానవ హక్కుల ఉల్లంఘన పై నిరసన కార్యక్రమాలు చేయడం జరిగింది అందులో భాగంగా ప్రభుత్వానికి జిల్లా కలెక్టర్,రెవెన్యూ డివిజనల్ అధికారులు ,తహసిల్దార్ల గారి ద్వారా గౌరవ ముఖ్యమంత్రి శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డికి డిమాండ్లతో కూడిన వినతి పత్రాలు అందజేయడం జరిగిందని అందులో భాగంగా డిసెంబర్ 11వ తేదీన నవాబుపేట మండల తహసిల్దార్ కు వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ డిసెంబర్ 10న 1948లో ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ మానవ హక్కుల సార్వత్రిక ప్రకటనను ఆమోదించిన రోజు. వివక్షను అంతం చేయడం ,పేదరికంపై పోరాటం చేయడం మరియు మానవ హక్కుల ఉల్లంఘన బాధితులను రక్షించడం వంటి ప్రధాన అంశాలు ప్రపంచ దేశాలు ఏకగ్రీవంగా ఆ రోజు ఆమోదించాయి.జీవించే హక్కు, స్వేచ్ఛ, వ్యక్తిగత భద్రత,సమానత్వం,వివక్ష,బానిసత్వం నుండి విముక్తి, హింస మరియు అవమానకరమైన పరిస్తితి నుండి విముక్తి. ఇవి మన రాజ్యాంగ మనకిచ్చుయిన హక్కులు,కానీ కులవివక్షత, మహిళా వివక్షత, బాలికలు మరియు మహిళల అపహరణలు, దళితులపై దాడులు,మానభంగాలు-హత్యలు జరుగుతున్నాయి. ఆదివాసీల అటవీహక్కుల వుల్లంఘన, నిర్వాసితులకు ప్రత్యామ్నాయ జీవనోపాధి కలిగించక పోవడం, దళిత - ఆదివాసీల రక్షణ చట్టాలు నీరు కార్చడం లాంటి అనేక మానవ హక్కుల ఉల్లంఘనలు జరుగుతూనే వున్నాయి.భూమి పైన, సహజ వనరుల పైన వీరికి హక్కు లేకపోవడం, నివాసయోగ్యమైన స్వంత ఇల్లు లేకపోవడం, విద్యా- వైద్యానికి దూరమైపోవడం, 70% గా వున్న గ్రామీణ ప్రాంతాల దళిత, ఆదివాసీల తో పాటు బహుజనులు స్వంత వనరులు లేక, ఉపాధి లేక, జీవనోపాధి లేక జీవనోపాధికై పట్టణాలకు వలస పోతున్నారు. ఇవన్నీ మానవ హక్కుల ఉల్లంఘనలు కాదా అనిఅన్నారు.స్వాతంత్ర్యం వచ్చి 75 సంవత్సరాలు గడచినా మా బతుకులు మేము బ్రతకలేమా ? గౌరవంగా, స్వంత వనరులు కలిగి, స్వేఛ్ఛగా జీవించే హక్కు మాకు లేదా అని ప్రశ్నించారు.ఈ సందర్భంగా ఐక్య రాజ్య సమితిలో అంగీకరించినట్టుగా మరియు మన రాజ్యాంగం కల్పించిన హక్కులను అమలు చేయాలని మేము ప్రబుత్వాల్ని డిమాండ్ చేస్తు జిల్లా కలెక్టర్లు తాసిల్దార్ల ద్వారా రాష్ట్ర ముఖ్యమంత్రి గారికి డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు వ్యవసాయ మరియు అనుబంధ కూలీలను నైపుణ్యత గల కూలీలుగా గుర్తించి ఉపాధి హామీ పథకంతో పాటూ అన్ని పనులలో కనీసవేతనం రూ 850/ గా నిర్ధారించాలి. స్త్రీ-పురుషులకు సమాన వేతనాలు ఇవ్వాలి,ఉపాధి హామీ పథకం లో జాబ్ కార్డులు కుటుంబానికి కాకుండా ప్రతి కూలీకి ఇవ్వాలి. ఒక్కొక్కరికి సంవత్సరానికి 200 పనిదినాలు ఉపాధి కల్పించాలి.భూమి లేని పేదలకు ఒక్కో కుటుంబానికి 5 ఎకరాల చొప్పు న పంచి, సాగు యోగ్యం గా అభివృ ద్ధిచేసి నీటి సౌకర్యం కల్పించాలి.అటవీ భూముల పై హక్కు చట్టాన్ని అమలు చేసి ఆదివాసీలకు పోడు భూములు పట్టాలు పంపిణీ చేయాలి. పీసా చట్టం అమలు చేయాలి.సాంప్రదాయ జీవనోపాదుల భద్రతకై సముద్రతీర మత్స్యకారులకు చేపల వేట హక్కు చట్టం చేయాలి.భూ సేకరణ లో నిర్వాసితులైన రైతులు, కూలీలు, చేతి వృత్తుల వారణదరికీ నష్ట పరిహారాలతో పాటూ ప్రతి కుటుంబావికీ 5 ఎకరాల భూమి. పక్కా గృహాలు ఇవ్వాలి.60 సంవత్సరాలు నిండిన పురుషులకు, 55 సంవత్సరాలు నిండిన ప్రతి గ్రామీణ మహిళకూ నెలకు రూ.5,000/లు , ఒంటరి స్త్రీలకు, వయసుతో నిమిత్తము లేకుండా నెలకు రూ.5,000/ పెన్షన్ ఇవ్వా లి.ప్రజా పంపిణీ ద్వారా ఒక్కొక్కరికి 10 కిలోల బియ్యం %--% చిరు ధాన్యాలతో పాటూ అన్ని నిత్యా వసర వస్తువులు తక్కువ ధరల్లో పంపిణీ చేయాలి. గ్యాస్ సిలెండర్ (14 కిలో) రూ 400 / కు ఇవ్వా లి. కిరోసిన్ లీటరు 10 రూపాయలకే ఇవ్వా లి.గర్భవతుల్కకు ప్రసూతి ప్రయోజనం రోజు వేతనం లెక్కగట్టి నెలకు రూ.10,000/ చొప్పు న 6 నెలలు ఇవ్వాలి.అసంఘటిత కార్మికులకు ప్రతి ఒక్క రికీ వైద్య సౌకర్యం వర్తింపజేసి %జూ×% లో వీరి పేర్లు నమోదు చేసుకోవాలి.అసంఘటిత రంగ కార్మికుల సాంఘిక భద్రతా కోడ్ వెంటనే అన్నీ రాష్ట్రాల్లో అమలు చేయాలి. సంక్షేమ కార్డులు ఏర్పాటు చేసి పంచాయితీ స్థాయిలో రిజిస్ట్రేషన్లు, దరఖాస్తులు తీసుకునే విధానం ఏర్పాటు చేయాలి.అందరికీ విద్యా, వైద్యం ఉచితంగా పూర్తి స్థాయిలో అందించాలి అందుకు ప్రభుత్వం తక్షణ చర్యలు చేపట్టాలి.ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ నిధులు దారి మళ్లించకుండా చట్టాన్ని సక్రమంగా అమలు చేయాలి.%ాజబీ ాు% అత్యాచార నిరోధక చట్టాన్ని కచ్చితంగా అమలు చేయాలి, బాధితులకు చట్ట పరమైన పరిహారం అందించాలి.పిల్లలు మరియు మహిళలు అపహరణకు గురికాకుండా గట్టి చర్యలు తీసుకోవాలి.కుల వివక్షతనూ, మహిళా వివక్షతనూ కచ్చితంగా అరికట్టాలి. వీటిన్ ఆచరించే వారిపై కటిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ వ్యవసాయ వృత్తిదాల యూనియన్ రాష్ట్ర మహిళా కార్యదర్శి డి వెంకటేశ్వరమ్మ జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లెపాగ శ్రీనివాసులు రుద్రారం యాదయ్య. వెంకటయ్య , కూచూరు రాములు కృష్ణయ్య శేఖర్ లక్ష్మి శ్రీనివాసులు రాజు పాల్గొన్నారు.

## ఫిర్యాదులను సత్వరం పరిష్కరించాలి - జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి



**గద్వాల మేజర్ న్యూస్ :** ప్రజా ఫిర్యాదులను పెండింగ్ ఉంచకుండా సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి ఆదేశించారు. సోమవారం కల్లెక్టరేట్ సమావేశము హాలు నందు ఏర్పాటు చేసిన ప్రజా వాణి సందర్భంగా జిల్లాలో వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజలు 45 పిర్యాదులు సమర్పించారని, వాటిలో ధరణికి సంబంధించిన భూ సమస్యలపై 30, ఆసరా పెన్షన్లు 3, ఇరిగేషన్ 3, విద్యా 3, వైద్య శాఖ లకు, ఇతర సమస్యలకు సంబంధించి 6 దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. మండలాలకు సంబంధించిన పలు గ్రామాల ప్రజలు ఇచ్చిన భూ సమస్యలపై పిర్యాదులను పరిశీలించారు. సంబందిత మండల తహసిల్దార్లతో మాట్లాడి ఆన్లైన్ రికార్డు చెక్ చేసి, ఫీల్డ్ వెరిఫికేషన్ పూర్తి చేసి రిపోర్ట్ పంపించాలని ఆదేశించారు. ప్రజావాణి ద్వారా వచ్చిన పిర్యాదులను పెండింగ్ ఉంచకుండా ఎప్పటికప్పుడు పూర్తి చేయాలనీ ఆదేశించారు. భూ సమస్యలకు సంబంధించిన పిర్యాదులను సంబంధిత అధికారులకు పంపి పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని పిర్యాదు దారులకు హామీ ఇచ్చారు. అదనపు కలెక్టర్ (స్తానిక సంస్తలు ) అపుర్వ్ చౌహాన్, రెవెన్యూ కలెక్టర్ చీర్ల శ్రీనివాసులు , ఎస్ డి సి సుబ్రహ్మణ్యం, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## సమగ్ర శిక్ష ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

## - టిపిసిసి అధికార ప్రతినిధి హర్షవర్ధన్ రెడ్డి కి వినతి



**పాలమూరు మేజర్ న్యూస్ :** సమగ్ర శిక్ష ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని సమగ్ర శిక్ష అభియాన్ ఉద్యోగ సంఘం ఆధ్వర్యంలో సోమవారం టీపీసీసీ అధికార ప్రతినిధి వ్యవస్థాపక అధ్యక్షులు గాల్ రెడ్డి హర్షవర్ధన్ రెడ్డికి అందించారు. ఈ సందర్భంగా సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం జేఏసీ మాట్లాడుతూ ఏండ్ల తరబడి సమగ్ర శిక్ష అభియాన్ సంస్థలో వేలాదిమంది కాంటాక్ట్ పద్ధతిన పనిచేస్తున్న ఉద్యోగుల సమస్యలు ప్రభుత్వం పరిష్కరించ టం లేదన్నారు. ఉద్యోగులందరికీ టైం స్కేలు, హెల్త్ కార్డులు సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం మహిళలకు వేతనంతో కూడిన ప్రసూతి సెలవులు ఇవ్వాలని గత ప్రభుత్వానికి ఎన్నోసార్లు విన్నవించిన పరిష్కారం చేయలేదన్నారు. ఇప్పటికైనా తమ సమస్యలు పరిష్కరించేటట్లుగా కృషి చేయాలని కోరారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో మాట్లాడి మా సమస్యలన్నీ పరిష్కరించాల్సిందిగా కోరారు. కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు గంగుల కృష్ణ రెడ్డి , చంద్రశేఖర్ గౌడ్ జిల్లా జేఏసీ కార్యదర్శి యాదగిరి కోశాధికారి ఎండి విక్రమ్ , మొగులయ్య ఎండి ఖాజా, విష్ణు, హర్ష కుమార్, జ్యోతి ,అనసూయ, ప్రణీత, రమాదేవి, శంకర్, ప్రభాకర్, చైతన్య, ఇంతియాజ్, వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# నేడు ముక్కంటికి 33333 దీపార్చన



**మక్తల్, రూరల్ మేజర్ న్యూస్ :** కార్తీక అమావాస్య సందర్భంగా మక్తల్ పట్టణంలోని ఆజాద్ నగర్ లో వెలిసిన శ్రీ ఉమామహేశ్వరాలయంలో ఈ నెల 12న అమావాస్య సందర్భంగా ముక్కంటికి 33333 దీపార్చన కార్యక్రమం జరగనుంది. కార్తీక దీపోత్సవం కోసం ఆలయం సర్వాంగ సుందరంగా ముస్తాబైంది. ఆలయ కమిటీ సభ్యులు కార్తీకదీపం పురస్కరించుకుని గత 30 రోజులుగా ప్రతి రోజు సాయంత్రం ఆలయంలో కార్తీక దీపోత్సవం వేడుకలు వైభవంగా నిర్వహించారు .12న అమావాస్య సందర్భంగా ముక్కంటికి 33333 కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశారు .కార్తీక అమావాస్య దీపోత్సవాన్ని పురస్కరించుకుని 12న మంగళవారం తెల్లవారుజామున 4:00 గంటలకు స్వామివారికి మహా రుద్రాభిషేకం నిర్వహించనున్నట్లు ఆలయ అర్చకులు సిద్దిరామయ్య స్వామి ఆలయ కమిటీ సభ్యులు సి వి,ఆంజనేయులు , బి. ఆంజనేయులు సూర్య, బి శ్రీనివాసులు ,పోలేపల్లి అనంత కుమార్ తెలిపారు. సాయంత్రం 6:00 గంటలకు ఆలయం వద్ద నిర్వహించనున్న కార్తీకదీపోత్సవం వేడుకల్లో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్తీక దీపం వెలిగించి కృపకు పాత్రులు కావాల్సిందిగా వారు విజ్ఞప్తి చేశారు. కార్తీకదీపం ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా స్థానిక ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి పాల్గొంటారని అదేవిధంగా వక్తగా దేవి ఉపాసకులు గౌరయ్య పాల్గొని ధార్మిక ఉపన్యాసం ఇవ్వనున్నట్లు వారు తెలిపారు. ఈ వేడుకలో భక్తులు పాల్గొని కార్తీక దీపోత్సవాన్ని విజయవంతం చేయవలసిందిగా వారు కోరారు. భక్తులకు తీర్థప్రసాదాలు స్వీకరించి వెళ్లాలని వారు కోరారు.

# ఫిర్యాదులను చట్ట ప్రకారం పరిష్కరించాలి

## - జిల్లా అదనపు ఎస్పీ ఎన్ రవి




**గద్వాల మేజర్ న్యూస్ :** పోలీస్ స్టేషన్ లకు వచ్చే ప్రతి ఫిర్యాదును వాస్తవ పరిస్థితులకు అనుగుణంగా పరిశీలించి చట్ట ప్రకారం పరిష్కరించాలని జిల్లా అదనపు ఎస్పీ ఎన్ రవి పోలీస్ అధికారులను ఆదేశించారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిర్వహిస్తున్న గ్రివేన్స్ డే కార్యక్రమం సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించారు. వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 13 మంది బాధితుల ఫిర్యాదులను క్షుణ్ణంగా పరిశీలించిన పోలీస్ జిల్లా అదనపు ఎస్పీ గారు వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఫిర్యాదులో భూ వివాదాలు, కుటుంబ తగాదాలు, చీటింగ్ పై వచ్చిన బాధితుల ఫిర్యాదులను పరిశీలించారు. ఫిర్యాదలపై క్షేత్రస్దాయిలో విచారణ జరిపి చట్టపరమైన చర్యలు తీసుకొవాలని సంబంధిత పోలీస్ అధికారులను ఆదేశించారు.

# ఎమ్మెల్యేగా అనిరుధ్ రెడ్డి గెలుపును పురస్కరించుకొని శబరిమలకు పాదయాత్రగా స్వాములు



**రాజాపూర్, మేజర్ న్యూస్ :** జడ్చర్ల నియోజకవర్గ శాసనసభ్యులు జనంపల్లి అనిరుద్ రెడ్డి గెలిచిన శుభ సందర్భంగా సింగమ్మగూడకు చెందిన అయ్యప్ప స్వాములు ఆదివారం రాత్రి రంగారెడ్డి గూడ నుంచి శబరిమలకు పాదయాత్రగా బయలుదేరడం జరిగింది. ఈ పాదయాత్ర కార్యక్రమాన్ని జడ్చర్ల శాసనసభ్యులు జనంపల్లి అనిరుద్ రెడ్డి ప్రారంభించారు. అయ్యప్ప స్వామి మాల ధరించిన సభావాట్ రాందాస్ గురుస్వామి వారి ఆధ్వర్యంలో ఈ పాదయాత్ర కొనసాగుతుంది. పాదయాత్రగా బయలుదేరిన వారిలో గోపి గురుస్వామి, శ్రీనివాసులు గురుస్వామి, సింగమ్మ గూడా తండా అయ్యప్ప స్వాములు ఉన్నారు.

# గుండెపోటుతో ఏఎస్ఐ మృతి



**ఇటిక్యాల మేజర్ న్యూస్ :** జోగులాంబ గద్వాల జిల్లా ఇటిక్యాల పోలీస్ స్టేషన్ లో ఏఎస్ఐ గ విధులు నిర్వహించే అయ్యన్న సోమవారం గుండెపోటుతో మృతి చెందారు. కర్నూలు ప్రభుత్వాసుపత్రిలో మరణించడం జరిగింది. అయ్యన్న వివిధ పోలీస్ స్టేషన్ల లో చక్కటి ప్రతిభను మెరుగైన సేవలు కనబరిచి ఎంతో మంచి పేరును సంపాదించుకున్నారు. ఇలాంటి మంచి మనిషిని కోల్పోవడం చాలా బాధాకరంఅని తోటి కానిస్టేబులు ప్రజలు అన్నారు.

# వివిధ శాఖలలో ఉన్న పెండింగ్ ఫిర్యాదులను తక్షణమే పరిష్కరించాలి

## - జిల్లా అదనపు కలెక్టర్ సీతారామారావు



**నాగర్ కర్నూల్, మేజర్ న్యూస్:** జిల్లా లో వివిధ శాఖల వారీగా తమ శాఖల పరిధిలో ఉన్న అన్ని పెండింగ్ ఫిర్యాదులను తక్షణమే పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ కె సీతారామారావు అధికారులను ఆదేశించారు. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల నిర్వహణ తర్వాత జిల్లా కలెక్టర్ ఉదయ్ కుమార్ ఆదేశాల మేరకు సోమవారం ఉదయం నాగర్ కర్నూల్ సమీకృత కలెక్టరేట్ ప్రజావాణి హాల్లో పిడి డిఆర్డిఏ నర్సింగ్ రావు, కలెక్టరేట్ ఏవో శ్రీనివాసులు తో కలిసి ప్రజావాణి ఫిర్యాదుదారుల నుండి ఫిర్యాదులను అదనపు కలెక్టర్ కె సీతారామారావు స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా అధికారులతో ఆయన మాట్లాడుతూ జిల్లాలోని మూడు నియోజకవర్గాల పరిధిలో ఎన్నికలను సజావుగా నిర్వహించడంలో కృషి చేసిన అధికారులందరని శుభాకాంక్షలు తెలిపారు. శాసనసభ ఎన్నికలు పూర్తి అయ్యాయని తిరిగిన పంచాయతీరాజ్, పార్లమెంట్ ఎన్నికలు వచ్చేవరకు ఆయా శాఖల్లో పెండింగ్ లో ఉన్న పనులన్నీ పూర్తి చేయాలని సూచించారు. ముఖ్యంగా ప్రజావాణి దరఖాస్తులు ఏమైనా ఉంటే వాటిని, కోర్టు కేసులు, బడ్జెట్ కు సంబంధించిన పనులు పరిష్కరించాలని సూచించారు. శాఖాపరమైన పనుల్లో పునరంకితం కావాలని అదేసమయంలో పని నైపుణ్యత పెంచుకునే ప్రయత్నం చేయాలని తెలియజేశారు. సోమవారం ప్రజావాణిలో మొత్తం (98 ) ఫిర్యాదులు వచ్చాయి. అందులో 80 ఫిర్యాదులు భూ సంబంధించినవి కాగా, 18 ఫిర్యాదులు గ్రామీణ అభివృద్ధి, పంచాయతీరాజ్, వైద్య ఆరోగ్య, అటవీ తదితర శాఖలకు సంబంధించిన దరఖాస్తులు వచ్చాయి. జిల్లా అధికారులు, వివిధ శాఖల అధికారులు తదితరులు ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొన్నారు.

# జాతీయస్థాయి క్రీడలకు ఎంపికైన క్రీడాకారిని



**మక్తల్,రూరల్ మేజర్ న్యూస్:** మక్తల్ ఆనంపల్లి గేర్ కి చెందిన నీలి యాదగిరి అంజమ్మ కూతురు నీలి నందిని, ఈనెల 9, 10వ తేదీలలో మహబూబ్ నగర్ జిల్లా జడ్చర్లలో జరిగిన రాష్ట్రస్థాయి 17 సంవత్సరాల లోపు ఫుట్బాల్ బాలికల విభాగంలో పాల్గొని, అసమాన క్రీడా నైపుణ్యతను, క్రీడా ప్రతిభను చాటి జాతీయస్థాయి 17 సంవత్సరాల లోపు స్కూల్ గేమ్స్ ఫుట్బాల్ క్రీడలకు ఎంపికైనట్లు తండ్రి నీలి యాదగిరి సంతోషాన్ని వ్యక్తపరుస్తూ, సోమవారము విలేకరుల సమావేశంలో తెలిపారు. జాతీయస్థాయి ఫుట్బాల్ క్రీడలకు ఎంపికైన నీలి నందినిని, క్రీడా పాఠశాలకు పంపిన విశ్రాంత పిఈటి బి.గోపాలమును, తండ్రి యాదగిరిని మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి తన స్వగృహంలో ఘనంగా సన్మానించి, అభినందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి మాట్లాడుతూ నందిని జాతీయస్థాయి క్రీడలలో రాణించాలని, క్రీడలకు, క్రీడాకారులకు పూర్తి సహకారం అందిస్తానని ఆయన తెలిపారు. బి.గోపాలం పిఈటిగా రిటైర్మెంట్ అయి కూడా క్రీడాకారులకు వివిధ క్రీడలలో ఉచితంగా మెరుగైన శిక్షణ ఇస్తూ, ఎంతోమందిని జాతీయస్థాయి క్రీడలకు, క్రీడా పాఠశాలకు, క్రీడా అకాడమీ లకు పంపడం, ప్రభుత్వ ఉద్యోగులుగా తీర్చిదిద్దడం గర్వకారణమని ఎమ్మెల్యే వాటికి శ్రీహరి తెలిపారు . జాతీయస్థాయి ఫుట్బాల్ ,స్కూల్ గేమ్స్ క్రీడలకు ఎంపికైన నందిని తెలంగాణ రాష్ట్ర బాలికల ఫుట్బాల్ జట్టులో,ఈనెల 17 నుండి 19 వరకు బీహార్ రాష్ట్ర పాట్నాలో జరుగు జాతీయస్థాయి క్రీడలలో పాల్గొంటుందని బి.గోపాలం తెలిపారు. 2017 మే, నెలలో మక్తల్ లో నిర్వహించిన, ఉచిత వేసవి క్రీడా శిక్షణ శిబిరంలో విశ్రాంత పీఈటి బి.గోపాలం దగ్గర నందిని మెరుగైన శిక్షణ పొంది, హైదరాబాద్ హకీంపేట క్రీడా పాఠశాలకు ఎంపికై 4 తరగతిలో ప్రవేశం పొంది, అక్కడ స్పెషల్ గేమ్ గా ఫుట్బాల్ క్రీడను ఎచ్చుకొని, కోచ్ ద్వారా శిక్షణ పొంది, 2019లో హైదరాబాదులో జరిగిన14 సంవత్సరాలలోపు స్కూల్ గేమ్స్ రాష్ట్రస్థాయి ఫుట్బాల్ క్రీడల్లో పాల్గొని, జాతీయ స్థాయి క్రీడలకు ఎంపికై దేశ రాజధాని ఢిల్లీలో జరిగిన జాతీయ స్థాయి క్రీడల్లో పాల్గొని ప్రశంసా పత్రం పొందినది. 2020లో తెలంగాణ రాష్ట్ర ఫుట్బాల్ అసోసియేషన్ జూనియర్స్ ఫుట్బాల్ క్రీడల్లో మంచిర్యాలలో జరిగిన రాష్ట్ర స్థాయి క్రీడల్లో పాల్గొని, జాతీయస్థాయి క్రీడలకు ఎంపికై రాజస్థాన్ రాష్ట్ర జైపూర్ లో జరిగిన జాతీయ స్థాయి క్రీడల్లో మూడో స్థానం పొందినది. ప్రస్తుతము హకీంపేట హైదరాబాద్ క్రీడా పాఠశాలలో పదవ తరగతి చదువుతూ, ఈనెల 9 నుండి 10 వరకు మహబూబ్ నగర్ జిల్లా జడ్చర్ల లో జరిగిన రాష్ట్రస్థాయి 17 సంవత్సరాల లోపు ఫుట్బాల్ క్రీడల్లో పాల్గొని క్రీడా నైపుణ్యతను ప్రదర్శించి, జాతీయస్థాయి ఫుట్బాల్ క్రీడలకు ఎంపికై, ఈనెల 17 నుండి 20 వరకు బీహార్ రాష్ట్ర పాట్నాలో జరుగు జాతీయ స్థాయి ఫుట్బాల్ క్రీడలలో పాల్గొంటుందని బి.గోపాలం తెలిపారు. జాతీయస్థాయి ఫుట్బాల్ క్రీడలకు ఎంపికైన నందినిని, తండ్రి ఎన్. యాదగిరిని స్థానిక ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి, జిల్లా డివైస్ ఓ వెంకటేష్ శెట్టి, రాష్ట్ర షూటింగ్ బాల్ ఉపాధ్యక్షుడు బి. గోపాలం, పీఈటీలు సి. అమ్రేష్, ఎన్ .రాఘవేందర్, ఎస్. రమేష్ కుమార్, బి. దామోదర్, కే. రాకేష్, షాబుద్దీన్, భీమిరెడ్డి, అంజనేయులు, జి. శివకుమార్, జిల్లా క్రీడా సంఘాల బాధ్యులు, క్రీడాకారులు అభినందించారు.

# బాధితులకు అండగా ఉంటాం : ఎస్పీ హర్షవర్ధన్



**పాలమూరు మేజర్ న్యూస్ :** శాంతిభద్రతల పరిరక్షణ లో భాగంగా ప్రజల సమస్యల పరిష్కారానికి పోలీస్ శాఖ చిత్తశుద్ధితో పని చేస్తుందని, బాధితులకు అండగా ఉంటు ఫిర్యాదుల పై వెంటనే చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ అన్నారు. సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయం లో ఏర్పాటుచేసిన ప్రజావాణి సందర్భంగా వివిధ సమస్యల పై వచ్చిన ప్రజా ఫిర్యాదులను జిల్లా ఎస్పీ స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజావాణి లో బాధితుల నుండి వచ్చిన ఫిర్యాదుల పై ఆయా పోలీసు స్టేషన్ల అధికారులతో మాట్లాడుతూ, పోలీసు పరిధిలోని ప్రతి అంశాన్ని పరిష్కరించడంతో పాటు బాధితులకు న్యాయం చేయడంలో వేగంగా చర్యలు తీసుకోవాలని పోలీస్ అధికారులను ఆదేశించారు. పిర్యాదు దారులు సివిల్ వివాదాలను కోర్టులోనే పరిష్కరించుకో వలసిందిగా సూచించారు. బాధితులకు ఖచ్చితంగా న్యాయం జరుగుతుందని తెలియజేస్తూ చట్టవ్యతిరేకంగా వ్యవహరిస్తూ శాంతిభద్రతల పరిస్థితులకు భంగం కలిగించేవారి పట్ల కఠినంగా వ్యవహరించాలని అధికారులను ఆదేశించారు.

# జిల్లా గ్రంధాలయ నిర్మాణం పనులను పరిశీలించిన ఎమ్మెల్యే



**గద్వల మేజర్ న్యూస్:** గద్వాల జిల్లా కేంద్రంలోని కే ఎల్ ఐ క్యాంపు సమీపంలో జిల్లా గ్రంథాలయ నిర్మాణం పనులను ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి సోమవారం పరిశీలించారు. త్వరగా గ్రంథాలయం నిర్మాణం పనులు పూర్తి చేసి విద్యార్థులకు పాఠకులకు ప్రజలకు అన్ని రకాల సౌకర్యాలతో ఆధునికరమైన రంగులతో నిర్మాణం చేసి త్వరగా అందుబాటులో తీసుకువచ్చే విధంగా విషయాలని సంబంధిత కాంట్రాక్టర్ కు ఎమ్మెల్యే సూచించారు. ఎమ్మెల్యే వెంట మున్సిపల్ చైర్మన్ బిఎస్ కేశవ్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రామన్ గౌడు, ఎంపీపీ ప్రతాప్ గౌడ్ , వైస్ చైర్మన్ బాబర్, కౌన్సిలర్స్ నాగిరెడ్డి నరహరి శ్రీనివాసులు దౌలు శ్రీను, నరహరి గౌడు కృష్ణ, గద్వాల టౌన్ పార్టీ అధ్యక్షులు గోవిందు, ఉపాధ్యక్షులు ధర్మ నాయుడు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు రమేష్ నాయుడు కోటేష్, నాగులు యాదవ్, కురుమన్న, రిజ్వాన్ బంగి సుదర్శన్ , గంజి పేట రాజు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# దేవరకద్ర ఎమ్మెల్యే కి శుభాకాంక్షలు తెలిపిన కౌకుంట్ల సర్పంచ్



**కౌకుంట్ల మేజర్ న్యూస్:** కౌకుంట్ల మండల కేంద్రంలో విచ్చేసిన దేవరకద్ర ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డికి కౌకుంట్ల మండల సర్పంచ్ స్వప్న కిషన్ రావు వారి తల్లిదండ్రుల కలిసి ఆశీర్వదించి, మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

# జన జన జోగులాంబ జయహో..

- చివరి సోమవారం రోజు పోటెత్తిన భక్త జనం
- కిటకిటలాడిన జోగులాంబ దేవి బాల బ్రహ్మేశ్వర స్వామి ఆలయాలు
- కార్తీక దీపాలతో ఆలయాలలో శోభా వాతావరణం
- వీఐపీలతో ఇబ్బంది పడ్డ సామాన్య ప్రజానీకం
- ఆలయ అధికారులపై మండిపడ్డ సామాన్య భక్తులు





**అల్లంపూర్ మేజర్ న్యూస్:** జనజన జయహో శ్రీ జోగులాంబ దేవి బాల బ్రహ్మేశ్వర స్వామి ఆలయాలలో కార్తీకమాసాలలో భాగంగా చివరి సోమవారం రోజు వేలాది మంది భక్తులు ఆలయ అధికారులు ఊహించని విధంగా అధిక సంఖ్యలో తరలివచ్చారు. ఉదయం భక్తులు తక్కువ సంఖ్యలో ఉండడంతో రాను రాను వివిధ దూర ప్రాంతాల నుంచి వచ్చిన సామాన్య భక్తులు వేలాదిగా ఆలయాలకు పోటెత్తారు. తెలంగాణ రాష్ట్రంలోని అష్టదశ శక్తిపీఠాలలో ఐదవ శక్తిపీఠంగా వీరాజిల్లుతున్న జోగులాంబ దేవి దక్షిణ కాశీగా పిలవబడే బాల బ్రహ్మేశ్వర స్వామి ఆలయాలలో భక్తులు వేలాదిగా తరలివచ్చి అమ్మవారిని స్వామివారిని దర్శించుకున్నారు. నెల రోజులపాటు కార్తీక దీపాల సందర్భంగా ప్రతిరోజు ఆలయాలలో భక్తులు అమ్మవారి స్వామివారి ఆలయాల ముందు

ఏర్పాటుచేసిన క్యూలైన్లలో సామాన్య భక్తులు గంటల తరబడి పిల్లాపాపలతో వేచి ఉండి అమ్మవారిని స్వామివారిని దర్శించుకోవాల్సి వచ్చింది. సామాన్య భక్తులు వేచి ఉన్న క్యూలైన్లలో ఇబ్బంది పడుతున్న ఒకవైపు వీఐపీ దర్శనం అంటూ మరోవైపు ప్రత్యేకంగా సామాన్య భక్తుల క్యూ లైన్ లో కాకుండా నేరుగా స్వామివారి అమ్మవారి ఆలయాలలోకి ప్రవేశించడంతో ఫ్రీ లైన్లో ఉన్న సామాన్య భక్తులు ఆలయ అధికారులపై మండిపడ్డారు. ఆలయాలకు ప్రత్యేకంగా ఫ్రీగా క్యూ లైన్ లో వచ్చిన భక్తులతో ఆదాయం సమకూరుస్తున్న మరోవైపు విఐపి ల పేరుతో ఆలయాలకు ఆదాయాన్ని గండి కొడుతున్నారని భావన భక్తులు ఆలయ అధికారులపై మండిపడ్డారు. ప్రత్యేక ఏర్పాట్లు చేయడంలో అధికారులు విఫలం... తెలంగాణ రాష్ట్రంలోని ఐదవ శక్తిపీఠంగా విరాజిల్లుతున్న శ్రీ జోగులాంబ దేవి బాల బ్రహ్మేశ్వర స్వామి ఆలయాలలో కార్తీకదీపం చివరి రోజు అయినా సోమవారం అధిక సంఖ్యలో భక్తులు తరలివస్తారని సమాచారం ఉన్న

సంబంధిత జిల్లా కలెక్టర్ దేవదాయ శాఖ అధికారులు చర్యలు తీసుకొని సామాన్య భక్తులకు ఇబ్బంది కలిగిస్తున్న అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. పిల్లాపాపలతో వేలాదిగా తరలివచ్చిన సామాన్య భక్తులు ఇబ్బంది పడవలసి వచ్చిందని కేవలం ఆలయాలలో సిబ్బంది వ్యాపారం చేస్తున్న వ్యాపారస్తులు తమ స్వలాభం కొరకు జేబులు నింపుకోవడానికి సామాన్య భక్తులకు నిలువున దోపిడీ చేస్తున్నారని భక్తులు ఆలయ సిబ్బందిపై మండిపడ్డారు. కార్తీకదీపంలతో ఆలయాలలో శోభ వాతావరణం... నెలరోజులపాటు కార్తిక మాసాల సందర్భంగా ఆలయాలలో ప్రత్యేక పూజలు నెలకొన్నాయి. కార్తిక మాసాలలో భాగంగా చివరి సోమవారం రోజు శ్రీ జోగులాంబ దేవి బాల బ్రహ్మేశ్వర స్వామి నవబ్రహ్మ ఆలయాలలో కార్తీక దీపాలతో అంగరంగ వైభవంగా భక్తులతో కిటకిటలాడాయి. జోగులాంబ దేవి ఆలయాల ముందు బాల బ్రహ్మేశ్వర స్వామి ఆలయాల సమీపంలో మహిళలు కోటి ఒక్క దీపాలతో ఆలయాల ప్రాంగణాలలో భక్తులు వెలిగించారు. భక్తులు అనుకున్న తమ కోరికలను అమ్మవారి స్వామివారి ఆలయాలలో దర్శించుకున్న అనంతరం భక్తులు తమ యొక్క కోరికలు నెరవేర్చాలని అమ్మవారికి స్వామివారికి నివేదించుకున్నారు. కోటి ఒక లింగాలకు నిలయమైన అలంపూర్







కార్తీక దీపాలను వెలిగిస్తున్నారు. అందులో భాగంగా కార్తీకదీపం చివరి సోమవారం రోజు వివిధ దూర ప్రాంతాల నుంచే కాక తెలంగాణ మహారాష్ట్ర కర్ణాటక ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల నుండి వేలాదిగా తండోపతండాలుగా భక్తులు తరలివచ్చారు. బాల బ్రహ్మేశ్వర స్వామి జోగులాంబ దేవి ఆలయాలలో సామాన్య భక్తులు స్వామివారిని అమ్మవారిని దర్శించుకోవడానికి చాలా ఇబ్బంది పడ్డారు. ఆలయాలలో ఇబ్బంది పడ్డ సామాన్య భక్తులు... కార్తీకదీపం భాగంగా చివరి రోజు చివరి ఆర్థిక సోమవారం కావడంతో పిల్లాపాపలతో వివిధ దూర ప్రాంతాల నుంచి సామాన్య భక్తులు వేలాదిమంది తరలివచ్చారు. ఆలయ అధికారులు

ఆలయ పాలకమండలి అధికారులు ఇలాంటి ప్రత్యేక ఏర్పాట్లు చేయకపోవడం చాలా విడ్డూరమని ఆలయాలకు వచ్చిన వేలాది మంది భక్తులు పాలకమండలి అధికారులపై మండిపడ్డారు. వివిధ దూర ప్రాంతాల నుంచి ముందుగానే ఆలయాలకు వేలాది మంది భక్తులు తరలి వస్తారని సమాచారం ఉన్న కూడా ఆలయ అధికారులు నిర్లక్ష్య ధోరణి వహించారని భక్తులు వేలాదిమందిగా తరలివచ్చిన అట్టి భక్తులపై ఎలాంటి ఏర్పాట్లు చేయకపోవడం దేవాలయ అధికారులకు తగదని శక్తి పీఠంగా విరాజిల్లుతున్న జోగులాంబ దేవి అమ్మవారి ఆలయాలలో కేవలం అధికారులు నిమిత్తమాత్రులుగా ఉండి ప్రేక్షక పాత్ర వహిస్తున్నారని ఇట్టి అధికారులపై

పుణ్యక్షేత్రం... తెలంగాణ రాష్ట్రంలోనే కోటి యొక్క లింగాలకు నిలయమైన అల్లంపూర్ పుణ్యక్షేత్రంలోని ఈ ప్రాంతంలో వెలసిన కోటి యొక్క శివలింగాలను దర్శించుకుంటే తమ పుణ్యఫలమైన కోరికలు నెరవేరుతాయని భక్తుల నమ్మకంతో చేసుకున్న పాపాలు తొలగిపోతాయని భక్తులు వందలాది కిలోమీటర్ ల దూరం నుండి ఈ ప్రాంతాన్ని దర్శించుకోవడంతో భక్తులు చేసుకున్న పుణ్యఫలమే భక్తులకు వరిస్తుందని నమ్మకం. బాల బ్రహ్మేశ్వర స్వామి జోగులాంబ దేవి అమ్మవారి ఆలయాలలో గంటల తరబడి హీరోయిన్ లో నిలబడి స్వామివారిని అమ్మవారిని దర్శించుకోవడం ఎంతో పుణ్యం చేసుకున్నా ప్రతిఫలమే భక్తుల కోరికలకు నిదర్శనం.

## ఎన్ఆర్ఈజీఎస్ పనుల సామాజిక తనిఖీ బృందాల పరిశీలనపై విచారణ



**బిజినపల్లి మేజర్ న్యూస్ :** మండలంలోని ఆయా గ్రామాల్లో పది రోజుల పాటు 12 సామాజిక తనిఖీ బృందాలు ఎన్ఆర్ఈజీఎస్ పనుల వివరాలను గ్రామ సభల ద్వారా చేసిన తనిఖీ వివరాలను సోమవారం మండల సమావేశంలో అధికారులకు సామాజిక తనిఖీ కార్యకర్తలు వివరిం చారు. మండలంలోని 35 గ్రామ పంచాయతీల పరిధిలో 13వ సామాజిక తనిఖీ ప్రజా వేదిక ద్వారా జాతీయ ఉపాది హామీ పథకం ద్వారా 2022, ఏప్రిల్ 1 నుంచి 2023, మార్చి 31 వరకు రూ.2.84 కోట్ల నిధులను ఖర్చు చేసినట్ల గుర్తించినట్లు పేర్కొన్నారు. మొత్తం ఖర్చులో కూలీలకు రూ.2.67 కోట్లు వేతనాలుగా, సామాగ్రి కొనుగోలుకు రూ.16.63 లక్షలు ఖర్చు చేసినట్లుగా వివరాలను సేకరించినట్లు ఉన్నతాధికారులకు వివరించారు. కొన్ని గ్రామ పంచాయతీల్లో నిర్వహించిన తనిఖీల్లో చెల్లించిన బిల్లులకు, చేసిన పనులకు సారుప్యత లేదని అధికారుల దృష్టికి తీసుకొచ్చారు. అనంతరం ఆడిషనల్ డీఆర్డీఓ రాజేశ్వరి మాట్లాడుతూ పనుల వివరాల్లో లోపాలు ఉన్నట్లుగా గుర్తించిన సంబంధిత శాఖ అదికారులు పూర్తి సమాచారం ఇవ్వడంతో పాటు వివరణ ఇవ్వాలని ఆదేశించారు. కార్యక్రమంలో ఎంపీపీ శ్రీనివాస్ గౌడ్, ఎంపీడీఓ కృష్ణయ్య, అంబుడ్స్ మెన్ అధికారి జంగయ్య, ఎస్ఆర్పీ కొండల్, డీఆర్పీలు దశరథం, శ్రీను, తిరుపతయ్య, జైహింద్, వీఆర్పీలు, పంచాయతీ కార్యదర్శులు, పీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

## పథకాలను ప్రజలకు చేరే విధంగా అధికారులు కృషి చేయాలి

### - జిల్లా అధికారుల సమావేశంలో వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి



**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్:** తెలంగాణ రాష్ట్రంలో నూతన కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టనున్న వివిధ అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు అందించే విధంగా సమన్వయంతో కృషి చేయాలని వనపర్తి శాసన సభ్యులు తూడి మేఘా రెడ్డి అధికారులను సూచించారు. వనపర్తి నియోజకవర్గం నుండి శాసన సభ్యులు గా ఎంపికైన తర్వాత సోమవారం సాయంత్రం తొలిసారిగా స్థానిక ఐ.డి. ఒ.సి. ప్రజావాణి హాల్లో జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్ అధ్యక్షతన జిల్లా అధికారులతో పరిచయ కార్యక్రమం ఏర్పాటు చేశారు. శాసన సభ్యులుగా ఎన్నికై ఐ.డి ఒ .సి లోకి తొలిసారి వస్తున్న సందర్భంగా జిల్లా కలెక్టర్ తేజస్, అదనపు కలెక్టర్ ఎస్. తిరుపతి రావు శాసన సభ్యులకు పుష్ప గుచ్ఛం, శాలువాతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా శాసన సభ్యులు తూడి మేఘా రెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గంలో జరిగిన అసెంబ్లీ ఎన్నికలను పక్షపాతం లేకుండా పారదర్శకంగా నిర్వహించారని జిల్లా యంత్రాంగాన్ని, అధికారులను ప్రశంసించారు. ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు అందించే విధంగా అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో



పనిచేయాలని కోరారు. కాంగ్రెస్ ఇచ్చిన 6 గ్యారంటీ లలో తొమ్మిదవ తేదీన రెండు గ్యారంటీలను మహిళలకు ఆర్టీసిలో ఉచిత ప్రయాణం మహాలక్ష్మి, రాజీవ్ ఆరోగ్యశ్రీ వైద్య సహాయాన్ని 10 లక్షలకు పెంచటం అమలు చేయటం జరిగిందన్నారు. రెండు మూడు రోజుల్లో వనపర్తి జిల్లాలో ఆయా శాఖల వారీగా సమీక్ష నిర్వహిస్తామని, అందువల్ల గత 10 సంవత్సరాల్లో ఆయా స్కీమ్ ల వారీగా మంజూరు అయిన నిధులు, వాటి ఖర్చు, పూర్తి చేసిన పనులు తదితర పూర్తి వివరాలతో కూడిన నివేదికను సిద్ధం చేసుకోవాలని అధికారులను సూచించారు. ఇంజనీరింగ్, మున్సిపాలిటీ, వ్యవసాయ అనుబంధ శాఖలు తదితర అన్ని శాఖల పై సమీక్ష నిర్వహించడం జరుగుతుందన్నారు. జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్ మాట్లాడుతూ ప్రభుత్వం ద్వారా ప్రవేశ పెట్టే అభివృద్ధి, సంక్షేమ పథకాలను అర్హులైన లబ్ధిదారులకు అందించేవిదంగా ఆయా శాఖల అధికారులు, జిల్లా యంత్రాంగం కృషి చేస్తుందని తెలిపారు. రాష్ట్ర ఆబ్కారీ, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణా రావు, స్థానిక శాసన సభ్యులు తో కలిసి శాఖల వారీగా సమీక్ష సమావేశం ఏర్పాటు చేయడం జరుగుతుందనీ, శాఖల వారీగా నివేదికలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. అదనపు కలెక్టర్ ఎస్ తిరుపతి రావు, జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
మంగళవారం
12 డిసెంబరు 2023

## శ్రీ బాలాజీ గార్మెంట్స్‌ను ప్రారంభించిన దేవరకద్ర ఎమ్మెల్యే



**కౌకుంట్ల మేజర్ న్యూస్:** గోపన్ పల్లి గ్రామానికి చెందిన బుచ్చన్న గార్మెంట్స్ లో పాల్గొని కౌకుంట్ల మండల కేంద్రంలో శ్రీ బాలాజీ గార్మెంట్స్ ను ప్రారంభించిన దేవరకద్ర ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి. ఈ కార్యక్రమంలో కౌకుంట్ల మండల అధ్యక్షులు ఇస్రంపల్లి రాఘవేందర్ రెడ్డి ,కౌకుంట్ల మండల సర్పంచ్ స్వప్న కిషన్ రావు ,టిపిసిసి ఆర్గనైజింగ్ సెక్రటరీ అరవింద్ కుమార్ రెడ్డి,మరియు గోపన్ పల్లి, కౌకుంట్ల, పుట్టపల్లి, రాజోలి, కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## సేవా దృక్పథాన్ని అలవర్చుకోవాలి



**గండీడ్ మేజర్ న్యూస్:** సమాజంలో ప్రతి ఒక్కరూ సేవా దృక్పతాన్ని అలవర్చుకోవాలని,తోటి వారికి సహాయం చేయాలన్న మంచి గుణం అందరికీ ఉండాలని వీరశైవ లింగాయత్,లింగ బలిజ సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షులు,సేవా రత్నం అవార్డు గ్రహీత,రాష్ట్ర బిజెపి నాయకులు వెన్న ఈశ్వరప్ప అన్నారు. సోమవారం సాలార్ నగర్ గ్రామానికి చెందిన ఆటో డ్రైవర్ కొన్ని రోజుల క్రితం ప్రమాదవశాత్తు ఆటో బోల్తా పడి గాయాల పాలై చికిత్స కోసం ఆస్పత్రిలో చేరిన అతనికి ఆర్థికంగా ఇబ్బందులు ఉన్నాయని గ్రామస్తుల ద్వారా తెలుసుకోని అతనికి 20 వేల రూపాయల ఆర్థిక సహాయం తన అనుచరుల చేత అందజేశారు. బంటు నర్సప్ప,బిజెపి శక్తి కేంద్ర ఇన్చార్జి బద్వేశ్వర్,బి కృష్ణయ్య,వెంకట్ రాములు, రాఘవేందర్ గౌడ్,కృష్ణయ్య, రాములు పాల్గొన్నారు.

## దేవరకద్ర ఎమ్మెల్యే అధికారులతో సమీక్ష సమావేశం



**దేవరకద్ర మేజర్ న్యూస్:**దేవరకద్ర నియోజకవర్గ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో అగ్రికల్చర్, పంచాయతీరాజ్, ఆర్ అండ్ బి, మిషన్ భగీరథ, ఇరిగేషన్ మెడికల్ అండ్ పబ్లిక్ హెల్త్ ఎడ్యుకేషన్, ఇరిగేషన్ అధికారులతో సమావేశమై పలు అంశాలపై చర్చించి, ప్రజా సేవకులుగా మనందరం కలిసి పనిచేసి, ప్రజలకు నిరంతర అందుబాటులో ఉంటూ నియోజకవర్గ అభివృద్ధికి పునరంకితం అవుదామని అధికారులను కోరిన దేవరకద్ర నియోజకవర్గ శాసనసభ్యులు జి. మధుసూధన్ రెడ్డి. ఈ కార్యక్రమంలో టిపిసిసి ఆర్గనైజింగ్ సెక్రటరీ అరవింద్ కుమార్ రెడ్డి ,అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## గొల్ల నారాయణకు పరామర్శించిన ఎమ్మెల్యే



**కౌకుంట్ల మేజర్ న్యూస్:** ఇటీవలే పక్షవాతంతో బాధపడుతున్న కౌకుంట్ల మండలానికి చెందిన గొల్ల నారాయణ ను పరామర్శించిన ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి. విషయం తెలుసుకొని దేవరకద్ర ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి వారిని పరామర్శించి వారి కుటుంబ సభ్యులకు మనోధైరం ఇచ్చారు.

## నిందితుడిని రిమాండ్

**గోపాలపేట మేజర్ న్యూస్ :** గోపాల్పేట మండలం పో లికేపాడు గ్రామానికి చెందిన శ్రీకాంత్ రెడ్డిని అరెస్టు చేసి కోర్టులో హాజరు పరిచినట్లు ఎస్సై వెంకటేశ్వర్లు తెలిపారు గ్రామంలోని శ్రీకాంత్ రెడ్డి పక్క రైతు బోరుమోటారు విద్యుత్ కనెక్షన్ ఎలాంటి సమాచారం ఇవ్వకుండా పాత కక్షలతో వాడుకున్నాడని బాధితుడుఏఈ కిఫిర్యాదు చేయగా విద్యుత్ ఏ ఈ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేసి నిందితుడిని కోర్టుకు హాజరు పరిచినట్లు ఎస్సై తెలిపారు

# ప్రజా సంక్షేమ పాలనకు పాటుపడుదాం

**- నాగర్కర్నూల్ ఎమ్మెల్యే డాక్టర్ కూచకుల్ల రాజేష్ రెడ్డి**

**- మండల కేంద్రంలో గజమాలతో ఘన స్వాగతం**



**బిజినేపల్లి మేజర్ న్యూస్:** తన మన అనే తారతమ్య భేదం లేకుండా ప్రజా సంక్షేమ పాలనకు కలికట్టుగా పాటుపడుదామని నాగర్ కర్నూల్ ఎవె ల్యే డాక్టర్ కూచకుల్ల రాజేష్ రెడ్డి అన్నారు. అసెంబ్లీలో ఎమ్మెల్యేగా ప్రమాణం స్వీకారం చేసి సోమవారం మండల కేంద్రానికి వచ్చిన ఎమ్మెల్యే రాజేష్ రెడ్డికి మండల కాంగ్రెస్ నాయకులు, ప్రజలు ఘన స్వాగతం పలికి, గజమాలతో సత్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పదేళ్ల అవినీతి, అక్రమార్కుల పాలనకు ముగింపు పలికి నూతన శకానికి నాంది పలికిన నియోజక వర్గ ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. నియోజక వర్గం లోని అన్ని గ్రామాల్లో పర్యటించి ప్రజల నుంచే నేరుగా సమస్యలను తెలుసుకొని పరిష్కరించి మీనమ్మకాని నిలబెట్టుకుంటానని అన్నారు. ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని అమలు చేసి ఇందిరమ్మ రాజ్యం స్థాపనకు పాటుపడుతామన్నారు. కార్యక్రమం లో మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు రోహిణి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి, జెడ్పీటీసీ తూం హరిచరణ్ రెడ్డి, కాంగ్రెస్ జిల్లా నాయకులు హబీబ్, కూచకుల్ల సుహాసన్ రెడ్డి, గంగనమోని తిరుపతయ్య, మలిశెట్టి వెంకటస్వామి, కొడిదల రాము, అమృత్ రెడ్డి, అవంతి, మండల అధ్యక్షుడు వి ద్దె రాములు, చికొంద్ర రాములు, జయకృష్ణ, నసీర్, డాక్టర్ తిరుమల్, రామచందర్, ముద్దం మధు, వెంకటేష్ గౌడ్, పాష, కత్తి ఈశ్వర్ తదితరులు ఉన్నారు.

## తెలుగు భాషోపాధ్యాయులు చర్యలు తీసుకోవాలి

**: స్కూల్ కాంప్లెక్స్ ఛైర్మెన్ శేఖర్**



**లింగాల, మేజర్ న్యూస్ :** విద్యార్థులు మాతృభాషపై పట్టు సాధించి ప్రతిభ కనబరిచితే చదువులో రాణించగలరని ఆ రీతిలో తెలుగు భాషోపాధ్యాయులు చర్యలు తీసుకోవాలని స్కూల్ కాంప్లెక్స్ చైర్మన్ శేఖర్ అన్నారు. సోమవారం లింగాలలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల యందు తెలుగు బోధించే ఉపాధ్యాయులకు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల ప్రగతి, పీరియడ్ ప్రణాళికల తయారీ, ప్రశ్న పత్రాల తయారీ, ప్రదర్శన, పిల్లల సర్వతో ముఖ అభివృద్ధి, బోధన ,అభ్యాసన ప్రక్రియలు తదితర అంశాలపై చర్చ పాటు విద్యార్థుల ఉన్నతి మరియు లక్ష్య కార్యక్రమంలో బాగంగా పలు అంశాలు చర్చించడం జరిగింది. పిల్లలను ఆకట్టుకునే రీతిలో తెలుగును బోధించాలని సూచించారు. ఈ సమావేశానికి ఉప్పునుంతల, బల్మూర్, లింగాల మండలాలలో పని చేస్తున్న తెలుగు భాషోపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఓ కాంగ్రెస్ పార్టీ కార్యకర్త అభిప్రాయం చర్చనీయాంశమైంది

**నవాబ్ పేట మేజర్ న్యూస్ :** గ్రామ కాంగ్రెస్ పార్టీ మిత్రులారా ఆ పార్టీలో ఉండి దేగ కళ్ళతో ఎదురుచూస్తున్నారు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకోవడానికి ఒక్కరోజు కూడా ఓటమి భరించలేకపోతున్నారు. దయచేసి మండల నాయకులారా ఆలోచించండి గుంట నక్కలు వస్తున్నాయని తెలుస్తుంది దాదాపు 10 సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీ నాయకులని కార్యకర్తలని నరకయాతన చూపించారు. అన్ని విషయాలలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఎంతో ఇబ్బంది పడ్డారు దయచేసి ఆ గుంట నక్కలను దగ్గరికి రానివ్వకండి ఈ యొక్క సందేశాన్ని ప్రతి ఒక్క గ్రామానికి ప్రతి ఒక్క మండలానికి చేరవేయండి. అలాగే మన స్థానికంగా ఉండబడే మండల అధ్యక్షులు కి అలాగే మన నియోజకవర్గ ఎమ్మెల్యేకు తెలియపరచండి గ్రామం నుండి మండలం నుండి అధ్యక్షులు రాకపోతే వారిని ఎట్టి పరిస్థితుల్లో చేర్చుకోవద్దు అని ఎమ్మెల్యేకు చెప్పండి ఆ గుంటనక్కలని దగ్గరకు తీస్తే మళ్లీ వారు చెప్పినట్టే వినాల్సి వస్తుంది దయచేసి ఆలోచించండి వారు మనల్ని మన ఊరి ప్రజలని పెట్టిన ఇబ్బందుల గురించి ఆలోచించండి వారు మనకు చేసిన నష్టాల గురించి ఆలోచించండి వారిని ఆ గుంటనక్కలని మన పార్టీలోకి చేరిస్తే మన పార్టీ భవిష్యత్తు ఆగమవడం ఖాయం దయచేసి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆలోచించవలసిందిగా మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను అని సోషల్ మీడియాలో పోస్ట్ చేసారు.

## అధిక ధరలకు లిక్కర్ విక్రయం.. చర్యలు తీసుకోవాలని అధికారులకు ఫిర్యాదు



**రాజాపూర్, మేజర్ న్యూస్ :** రాజాపూర్ మండల కేంద్రంలో నూతనంగా వెలసిన మద్యం దుకాణాల్లో అధిక ధరలకు లిక్కర్ విక్రయిస్తున్నా సంబంధిత అధికారులు మాత్రం చూసి చూడనట్టు వ్యవహరిస్తున్నారని రాజాపూర్ మండల కేంద్రానికి చెందిన పలువురు యువకులు ఆరోపించారు. ఈ విషయమై సోమవారం జడ్చర్ల ఎక్సైజ్ శాఖ అధికారులకు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేసినట్లు వారు తెలిపారు. ఒక్కో బాటిల్ పై ఐదు రూపాయల నుంచి 50 రూపాయల వరకు అధికంగా విక్రయిస్తున్నట్లు వారు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు. మద్యం కొనుగోలు చేసిన వారికి బార్కోడ్ ద్వారా బిల్లులు ఇవ్వాల్సి ఉన్నా మద్యం దుకాణాల యాజమాన్యం వీటిని ఏమాత్రం అమలు చేయడం లేదని వారు పేర్కొన్నారు. ఇప్పటికైనా సంబంధిత శాఖ అధికారులు ఎక్కువ ధరలకు విక్రయిస్తున్న మద్యం దుకాణాల యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని రాజాపూర్ మండల కేంద్రానికి చెందిన యువకులు బుగ్గయ్య, ఆదిత్య, ప్రభాకర్, శేఖర్, రాము తదితరులు ఎక్సైజ్ శాఖ అధికారులకు ఫిర్యాదు చేసినట్టు తెలిపారు.

## ఎమ్మెల్యే కసిరెడ్డికి అభినందనల వెల్లువ



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** కల్వకుర్తి ఎమ్మెల్యేగా కసిరెడ్డి నారాయణరెడ్డి గెలుపొంది సోమవారం మొదటిసారి కల్వకుర్తికి రావడంతో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, అధికారులు తదితరులు ఎమ్మెల్యే ను కలిసి పూల బొకేలు అందించి శాలువాలతో ఘనంగా సత్కరించారు. అనంతరం ఎమ్మెల్యే నారాయణరెడ్డి పట్టణంలోని హనుమాన్ దేవాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అదేవిధంగా దర్గాను దర్శించుకుని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఎమ్మెల్యే వెంట ఆనంద్ కుమార్, షాన్ వాజ్ ఖాన్, విజయ్ కుమార్ రెడ్డి, మిరియాల శ్రీనివాస్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి , సంతు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ జిల్లా ఎస్టీ సెల్ కన్వీనర్ బాలు నాయక్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే చిట్టెం



**ధన్వాడ మేజర్ న్యూస్ :** ధనవాడ మండలానికి చెందిన కాంగ్రెస్ పార్టీ జిల్లా ఎస్టీ సెల్ కన్వీనర్ బాలు నాయక్ కు నారాయణపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం కు పిలుచుకుని జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

## నేడు ఎమ్మెల్యే జిఎంఆర్ పాదయాత్ర



**చిన్న చింతకుంట, మేజర్ న్యూస్ :** దేవరకద్ర ఎమ్మెల్యేగా ప్రమాణ స్వీకారం చేసిన జి.మధుసూదన్ రెడ్డి మంగళవారం తన స్వగ్రామమైన ధమగ్న పూర్ గ్రామం నుంచి పల్లె జనుల ఆరాధ్య దైవం, పేదల తిరుపతిగా పేరుగాంచిన శ్రీ కురుమూర్తి దేవస్థానం వరకు పాదయాత్ర చేపడుతున్నట్లు కాంగ్రెస్ పార్టీ నాయకులు తెలిపారు.తన సొంత గ్రామం నుంచి కాంగ్రెస్ పార్టీ శ్రేణులను నడుమ పాదయాత్రగా శ్రీ కురుమూర్తి దేవస్థానానికి చేరుకొని స్వామివారికి మొక్కులు చెల్లిస్తారని తెలిపారు.ఈ పాదయాత్రకు నియోజకవర్గం నుంచి పార్టీ నేతలు అధిక సంఖ్యలో హాజరుకావాలని నాయకులు తెలిపారు.

## హరితహారం అగ్నికి ఆహుతి



**కృష్ణ మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని హిందూపూర్ సమీపంలోని నల్లగట్టు వైపు వెళ్లే రహదారి పక్కన రోడ్డుకు ఇరువైపులా నాటిన హరితహారం మొక్కలు సోమవారం అగ్నికి ఆహుతయ్యాయి. పర్యావరణ పరిరక్షణ కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన హరితహారంలో భాగంగా రోడ్డుకు ఇరువైపులా మొక్కలు నాటుతుంటే మరోవైపు గుర్తుతెలియని వ్యక్తులు  మొక్కలు తగలబెడుతున్నారు. హరితహారంలో మొక్కలు నాటలని చెప్పి నాటిన మొక్కలను నిప్పు పెట్టడం ప్రశ్నార్థకంగా మారుతోంది.అధికారులు మాత్రం ఆ రహదారిలో మండల కేంద్రానికి ప్రయణిస్తున్న పట్టించుకోవడం లేదని పలువురు ఆరోపిస్తున్నారు. హరితహారం మొక్కల పై నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ క్షేత్రస్థాయిలో అధికారులు పర్యవేక్షణ లేక మొక్కలు ఇలా అగ్ని కి ఆహుతయయన్నారు. కాబట్టి  అధికారులు స్పందించి కాళ్ళిపోయిన మొక్కలు స్థానంలో నూతన మొక్కలు నాటి సంరక్షించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## నేడుఉపాధి హామీ పథకం పనుల సామాజిక తనిఖీ నివేదిక

**గోపాలపేట మేజర్ న్యూస్ :** గోపాలపేట మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో మంగళవారం నాడు జాతీయ ఉపాధి హామీ పథకం పనుల సామాజిక తనిఖీ నివేదిక సమావేశం ఎంపీపీ సంధ్య అధ్యక్షతన నిర్వహించబడునని ఎంపీడీవో హుస్సేన్ అప్ప ఒక ప్రకటనలో తెలిపారు  మండలంలోని జాతీయ ఉపాధి హామీ పనుల పై బృందాలచే తనిఖీ నిర్వహించిన నివేదికను చదివి వినిపించబడునని తెలిపారు సర్పంచులు ఎంపీటీసీలు అందరూ హాజరు కావాలని కోరారు

## వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజా నర్సింహా ను కలిసిన ధారా భాస్కర్



**నవాబ్ పేట మేజర్ న్యూస్ :** తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ ను దేవరకొండ నియోజకవర్గ ఇంచార్జి ధారా భాస్కర్ మర్యాద పూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ రాష్ట్రం లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత నూతనంగా ఏర్పాటు అయినమంత్రి వర్గంలో చోటు దక్కించుకోవడంతో రాష్ట్ర ప్రజల అభివృద్ధికి కృషి చేయాలని కోరారు.

## వలస వెళ్లి మృత్యువాత పడ్డ మృతుల కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే విజయుడు



**అయిజ మేజర్ న్యూస్ :** అల్లంపూర్ నియోజకవర్గం ఐజ మండలం సింధనూరు గ్రామానికి చెందిన సునీత భర్త తిమోతి మరియు బాల నగర్ కు చెందిన మహిళ వారు వారి గ్రామాల నుండి పక్క రాష్ట్రమైన ఓర్వకల్లు కు ఇటుక బట్టి పని నిమిత్తం వలస వెళ్లారు. అయితే సోమవారం తెల్లవారుజామున 5 గంటల సమయంలో గోడ కూలి తిమోతి భార్య సునీత మరియు బాల నగర్ కు చెందిన మహిళ అక్కడికక్కడే మృతి చెందారు. ఇట్టి విషయం తెలుసుకున్న అలంపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే విజయుడు కర్నూల్ ప్రభుత్వ ఆసుపత్రిలో సునీత మరియు బాల నగర్ కు చెందిన మహిళ మృతదేహాలను చూసి కన్నీటి పర్యంతమయ్యి వారి కుటుంబాన్ని ఓదార్చి కచ్చితంగా మృతుల కుటుంబాలను ప్రభుత్వపరంగా ఆదుకుంటామని అలాగే మృతుల కుటుంబానికి సరైన న్యాయం జరిగేలా కేసు పూర్వపరాలు పరిశీలించాలని ఓర్వకల్ ఎస్సై తో ఫోన్లో మాట్లాడడం మాట్లాడారు. చనిపోయిన కుటుంబాల వారు గత కొన్ని సంవత్సరాల నుండి ఓర్వకల్లులోని ఇటుక బట్టీలో పనిచేస్తున్నరు, కూలి పని చేసుకుంటూ చాలీచాలని డబ్బులతో ఊర్లో గడపలేక ఇంత ఎక్కువ డబ్బులు వస్తాయి అని చెప్పి ఇలా వలస వెళ్లి తిరిగిరాని లోకానికి వెళ్లిన వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ వారి ఆత్మలకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థించారు.

## రైతులకు రుణమాఫీ.. రైతుబంధు ఏమైంది..?

### - డిసెంబర్ 9 తారీకు దాటినా ఊసేలేదు  - కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రశ్నించిన రాజపూర్ ఎంపీపీ సుశీల రమేష్ నాయక్



**రాజాపూర్, మేజర్ న్యూస్:** కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి రాగానే డిసెంబర్ 9వ తేదీన రైతుల ఖాతాల్లో రెండు లక్షల రుణమాఫీ, రైతుబంధు డబ్బులు, వరి కొనుగోళ్లలో 500 రూపాయల బోనస్ లాంటి పథకాలను ప్రకటించిన ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి  డిసెంబర్ 9 దాటినప్పటికీ దాని ఊసే ఎత్తడం లేదని,  రాజాపూర్ ఎంపీపీ సుశీల రమేష్ నాయక్ ప్రశ్నించారు. సోమవారం ఎంపీపీ సుశీల రమేష్ నాయక్ మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ప్రజలకు చేతకాని హామీలతో మభ్యపెట్టి గద్దెనెక్కిన తర్వాత వాటిని మర్చిపోవడం సరైంది కాదని, ఒకసారి కాంగ్రెస్ పార్టీ ఆత్మ విమర్శ చేసుకోవాలని సూచించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేసిందని, మేనిఫెస్టో లేని హామీలను సైతం అమలు చేసిన ఘనత కెసిఆర్ కు దక్కుతుందని గుర్తు చేశారు. ప్రజలకు ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను తూచా తప్పకుండా అమలు చేయాలని లేని పక్షంలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ప్రజల తరఫున ఉద్యమిస్తామని వారు హెచ్చరించారు.  జడ్చర్ల నియోజకవర్గంలో సైతం ఎమ్మెల్యేగా గెలిచిన అనిరుధ్ రెడ్డి  ఇచ్చిన హామీలను అమలు చేయాలని,  హామీలను అమలు చేయకపోతే ప్రజల పక్షాన ఆందోళన చేయాల్సి వస్తుందని ఈ సందర్భంగా ఎంపీపీ సుశీల రమేష్ నాయక్  హెచ్చరించారు.

## ఎమ్మెల్యే రాజేష్ రెడ్డికి ఘన స్వాగతం



**నాగర్ కర్నూల్, మేజర్ న్యూస్ :** ఎమ్మెల్యేగా ప్రమాణ స్వీకారం చేసి తొలిసారిగా నియోజకవర్గానికి వచ్చిన కూచుకుళ్ల రాజేశ్వర్ రెడ్డి కి నాగర్ కర్నూల్ నియోజకవర్గం కాంగ్రెస్ శ్రేణులు ఘనంగా స్వాగతం పలికారు నియోజకవర్గంలోని తిమ్మాజీపేట మండలం మర్రి కల్ గ్రామం నుండి జిల్లా కేంద్రానికి చేరుకునే వరకు  వట్టెం ,బిజినపల్లి, పాలెం, ఉయ్యాలవాడ, తదితర గ్రామాలలో బాణసంచాలు పేలుస్తూ సాధారంగా ఆహ్వానించారు  ఈ సందర్భంగాజిల్లా కేంద్రంలోని అంబేద్కర్,  మరియు బాబు జగ్జీవన్ రామ్ విగ్రహాన్ని కి ఆయన పూలమాలలు వేసి నివాళులర్పించారు అనంతరం కార్యకర్తలు ఆర్టీసీ బస్టాండ్ వద్ద కార్యకర్తలు యంఎల్ఏ కు గజమాలవేసి సత్కరించారు ఈ సందర్భంగా ఎమ్మెల్సీ  కూచుకుళ్ల దామోదర్ రెడ్డి, మాజీ ఎంపీ రవి లు మాట్లాడుతూ కాంగ్రెస్ విజయాన్ని ప్రజల విజయంగా భావించాలని కాంగ్రెస్ శ్రేణులకు వారు తెలిపారు  ఈ సందర్భంగా ఎమ్మెల్యే కూచుకుళ్ల రాజేశ్ రెడ్డి మాట్లాడుతూ తొలి ప్రయత్నంలోనే ఎమ్మెల్యేగా గెలిపించిన కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు నియోజకవర్గంలో ప్రశాంతంగా సుపరి పాలన అందించేందుకు కృషి చేస్తానని అన్నారు ఇకపై వ్యాపారులు ఎవరికి ఒక్క రూపాయి చెల్లించకుండా స్వేచ్ఛగా వ్యాపారం చేసుకోవచ్చని అన్నారు ప్రజలంతా భయం వీడి స్వేచ్ఛగా సంతోషంగా ఉండాలని ఆయన అన్నారు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరుగ్యారంటీలను వంద రోజులలో పూర్తిగా అమలు చేస్తారని ఇప్పటికే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రెండు గ్యారంటీలను అమలు చేశారని నియోజకవర్గంలో రాబోయే ఐదు సంవత్సరాలలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆశీస్సులతో అభివృద్ధి పనులు చేపడతానని ప్రజలందరూ తన అండగా ఉండి సహకరించాలని ఆయన కోరారు.

## కొండారెడ్డిపల్లి గేటు వద్ద ఇసుక ట్రాక్టర్ బైక్ ఢీ

### - ప్రమాదంలో ఒకరి పరిస్థితి విషమం



**వంగూరు మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని కొండారెడ్డిపల్లి గేటు వద్ద శ్రీశైలం హైవేపై ఇసుక ట్రాక్టర్ బైకును ఢీకొట్టడం జరిగింది. దీంతో బైక్ పై వస్తున్న ఇద్దరికీ తీవ్ర గాయాలు అయినాయి. వివరాల ప్రకారం కల్వకుర్తి మండల పరిధిలోని మార్చాల గ్రామానికి చెందిన కిషోర్ 35 శ్రీకాంత్ 25 సుద్దాకల్ గ్రామానికి చెందిన  యువకులు బైకుపై కల్వకుర్తి నుండి డిండి గ్రామానికి వస్తుండగా  కొండారెడ్డిపల్లి నుండి తాండ్ర గ్రామానికి వెళ్తున్న ఇసుక ట్రాక్టర్ కొండారెడ్డిపల్లి గేటు వద్ద బైకును ఢీకొట్టడంతో ఇద్దరికీ తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే అంబులెన్స్ లో కల్వకుర్తి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా ఒకరికి స్వల్ప గాయాలు కాగా కిషోర్ అనే యువకుని పరిస్థితి విషమంగా ఉంది. ఇతని పెండ్లి కూడా పది రోజుల కిందటే జరిగింది. మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్ ఆస్పత్రికి తరలించినట్లు ఈఎంటి వెంకటయ్య పైలెట్ పాండురంగయ్య తెలిపారు.

## రోడ్డు భద్రతట్రాపిక్ నియమాలు, సైబర్ నేరాలు పై  అవగాహన



**ఇటిక్యాల మేజర్ న్యూస్ :** జోగులాంబ గద్వాల జిల్లా ఎస్పీ రితిరాజ్ ,%ఖ్రూ% ఆదేశాల మేరకు ఎర్రవల్లి మండలం లోని  ధర్మవరం గ్రామం నందు షి టీమ్,పోలీస్ కళాబృందం, బరోసా టీమ్ బృందం  ప్రజలకు, యువకులకు రోడ్డు సేఫ్టీ, ట్రాఫిక్ నియమాలు పాటించకపోవడం వల్ల జరిగే అనర్ధాలు గురించి, సైబర్ నేరాలు, బాల్య వివాహాలు, మూఢనమ్మకాలు, షీ టీమ్స్ గురించి, డయల్-100 ప్రాముఖ్యత గురించి , బాధిత మహిళలకు బరోసా కేంద్రం అందిస్తున్న సేవల గురించీ, పోలీస్ చట్టాల గురించి, %జజు×=% వినియోగం గురించి ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. యువకులు మత్తు పదార్థాలకు బానిసలు కారాదని ఎవరైనా గుట్కాలు, గంజాయి, ఇతర మత్తు పదార్థాలు అమ్మినట్లు తెలిస్తే వెంటనే పోలీసువారికి తెలపాలని,  బాల్య వివాహాలు చేయడ%శీ% వల్ల మహిళలకు వచ్చే ఆరోగ్య సమస్యలు,  జరిగే నష్టాల గురించి కళాకారులు పాట రూపంలో తెలియజేశారు. ఎవరైన మొబైల్స్ ను పోగొట్టుకున్నాప్పుడు %జజు×=% అప్లికేషన్ సద్వినియోగం గురించీ తెలియజేసారు. షీ టీం సభ్యులు మాట్లాడుతూ ఎవరైనా మహిళలు, విద్యార్థినీ లు వేధింపులకు గురైతే పోలీస్ షీ టీం నెం 8712670312 కు ఫోన్ కాల్ లేదా వాట్సప్ మెస్సేజ్ ద్వారా సమాచారం అందిస్తే వేధింపులకు గురి చేసే వారి పై చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని,సమాచారం అందించిన వారి వివరాలను గోప్య%శీ%గా ఉంచుతామని అన్నారు. బరోసా సిబ్బంది మాట్లాడుతూ మైనర్ బాలికలను లైంగికంగా వేదిస్తే పోక్సో కేసులు నమోదు, తరువాత నిందితులకు జరిగే దుష్ఫలితాల గురించీ, బాధిత మహిళలకు బరోసా కేంద్రం అందిస్తున్న సేవల గురించి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో  కళాబృందం సభ్యులు ప్రస్తుతం జరుగుతున్న పోకడలపై పాటల రూపంలో మాటల రూపంలో అవగాహన కల్పించారు.  హెడ్ కానస్టేబుల్ రాదమ్మ, షి టీమ్, కళా బృంద%శీ% సభ్యులు, హన్మంతు, కృష్ణ, రామాంజనేయులు, బరోసా సిబ్బంది  పోలీస్ సిబ్బంది, గ్రామ  ప్రజలు  పాల్గొన్నారు.

# ప్రతి ఒక్క అధికారి బాధ్యతగా పనిచేయాలి

## - ప్రజాపాలన అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం - ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి





**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** ప్రతి ఒక్క అధికారి బాధ్యతగా పనిచేయాలని, అప్పుడే అభివృద్ధి సాధ్యమవుతుందని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. సోమవారం ఎంపీపీ మనోహర అధ్యక్షతన మండల పరిషత్ సాధారణ సర్వసభ్య సమావేశం మండల పరిషత్ సమావేశ భవనంలో నిర్వహించారు. సమావేశం వాడి విడిగా జరిగింది, సమావేశానికి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. అర్హులైన లబ్ధిదారులకు నష్టం చేకూరేలా అధికారులు పనిచేయొద్దని, నిజమైన పేదవాడికి సంక్షేమ ఫలాలు అందేలా చూడాలని సూచించారు, విధుల పట్ల అధికారులు నిర్లక్ష్యం ప్రదర్శిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు, సమన్వయంతో పని చేసినప్పుడే అభివృద్ధి జరుగుతుందని అన్నారు, నిరంతరం రైతాంగానికి విద్యుత్ అందిస్తామని దానిపై ఎలాంటి ఆపోహాలు పెట్టుకోవద్దని స్పష్టం చేశారు. కేఎల్ ఐ నీరు నిలిపివేయడంతో రైతాంగం అనేక ఇబ్బందులు ఎదుర్కొంటుందని దీనికి బాధ్యులు ఎవరని సంబంధిత అధికారులను ప్రశ్నించారు. అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ రైతాంగానికి ఇబ్బందులు కలిగిస్తే సహించేది లేదని తనదైన శైలిలో చురకల%శీ%టించారు. ఎన్నికల్లో గెలవడం కోసమే కొందరు నీటిని వృధా చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజా సంక్షేమం కోసం బాధ్యతగా పనిచేయాల్సిన అవసరం ఉన్నదన్నారు. పలు సమస్యలను ప్రజాప్రతినిధులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. దీంతో స్పందించిన ఎమ్మెల్యే నారాయణరెడ్డి విడతల వారీగా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. ప్రజా రంజక పాలన అందించడమే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. అధికారులు గాల్లో విహారం చేయొద్దని ప్రజల సంక్షేమం కోసం పాటుపడాలన్నారు. కల్వకుర్తి ప్రాంతం చైతన్యవంతమైనదని పునరుద్ఘాటించారు. సీఎం రేవంత్ రెడ్డి మన ప్రాంత వాసి కావడం ఎంతో గర్వకారణమని అన్నారు. తెలంగాణలో ప్రజా రంజకపాలన సాగుతుందన్నారు, మొదటిసారిగా కల్వకుర్తికి వచ్చిన ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డిని అధికారులు ప్రజాప్రతినిధులు పుష్పగుచ్చాలు అందించి శాలువాలతో ఘనంగా సత్కరించారు, ఈ కార్యక్రమంలో జడ్పీ వైస్ చైర్మన్ ఠాకూర్ బాలాజీ సింగ్, జడ్పిటిసి భరత్ ప్రసాద్, ఎంపీడీవో ఆంజనేయులు, తహసిల్దార్ ఇబ్రహీం, మార్కెట్ చైర్మన్ విజయ్ గౌడ్, వైస్ ఎంపీపీ గోవర్ధన్, వివిధ శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# తనను ఆదరించి ఎమ్మెల్యేగా గెలిపించిన ప్రజలకు అండగా ఉంటా

## - ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి - జిల్లా సరిహద్దు వద్ద ఎమ్మెల్యేకు ఘన స్వాగతం





**తిమ్మాజిపేట మేజర్ న్యూస్ :** నియోజకవర్గ ప్రజలు నన్ను ఆదరించి ఎమ్మెల్యేగా గెలిపించిన ప్రతి ఒక్కరికి అండగా ఉంటానని నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే కూచుకుల్ల రాజేష్ రెడ్డి అన్నారు. నగర్ కర్నూల్ ఎమ్మెల్యేగా అసెంబ్లీలో ప్రమాణం చేశాక మొదటిసారిగా నాగర్ కర్నూల్ పట్టణానికి వస్తున్న తరుణంలో నాగర్కర్నూల్ జిల్లా సరిహద్దు తిమ్మాజిపేట మండలం మరికల్ గ్రామంలో వద్ద ఎమ్మెల్యే రాజేష్ రెడ్డికి ఎమ్మెల్సీ కూచుకుల్ల దామోదర్ రెడ్డికి నాయకులు కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. మహిళలు మంగళ హారతులతో స్వాగతం పలికారు. మరికల్ గ్రామపంచాయతీ స్వాగతం బోర్డు దగ్గరనుంచి ప్రత్యేక వాహనంలో మండల నాయకులతో కలిసి ఎమ్మెల్యే భారీ ఎత్తున నిర్వహించిన ర్యాలీలో పాల్గొన్నారు. ప్రధాన రహదారి సమీపంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఎమ్మెల్యే నివాళులర్పించారు. మరికల్ నుంచి మోటార్ సైకిల్ ర్యాలీ భారీ కాన్వాయ్ తో తిమ్మాపేటకు చేరుకున్నారు. ఈ సందర్భంగా తిమ్మాజిపేట నాయకులు కార్యకర్తలు భారీ గజమాలతో స్వాగతం పలికారు. అంబేద్కర్ చౌరస్తాలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. గుమ్మకొండ గ్రామంలో ముసలి దామోదర్ రెడ్డి హర్షవర్ధన్ రెడ్డి భారీ గజమాలతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తనను కడుపులో పెట్టుకొని గెలిపించిన నాగర్ కర్నూల్ నియోజకవర్గంలోని ప్రతి ఒక్కరు స్వేచ్ఛగా ఉండవచ్చు అని కార్యకర్తల హర్షధ్వానాల మధ్య తెలిపారు. తాను ప్రజలకు సేవ చేసేందుకు రాజకీయాల్లోకి వచ్చానని తాను మీ సేవకుడిగా ఉంటానని భరోసా ఇచ్చారు. తనను ఎమ్మెల్యేగా గెలిపించడంలో కృషిచేసిన ప్రతి ఒక్కరికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. తను ఆదరించిన ప్రజలకు అండగా ఉంటానని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే ఎమ్మెల్సీ తో పాటు పిసిసి సభ్యుడు మల్లయ్య గౌడ్ పార్టీ అధ్యక్షుడు వెంకట్రాంరెడ్డి యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు దానం బాలరాజ్ సీనియర్ నాయకులు శ్రీనివాస్ బహదూర్ ఉస్మాన్ లక్ష్మీనారాయణ లింగం మాధవులు అబ్దుల్ రవుఫ్ గిరిజాశంకర్ భాస్కర్ రెడ్డి శ్రీనివాస్ రెడ్డి నర్సింలు యాదవ్ జగన్ లక్ష్మయ్య రాజు దేవస్వామి వరుణ్ కుమార్ ముబారక్ అశోక్ రెడ్డి దామోదర్ రెడ్డి కొత్త వెంకటయ్య తిరుపతయ్య జంగిరెడ్డి జంగయ్య తదితరులు పాల్గొన్నారు.

# శాఖల వారిగా పెండింగ్‌లో ఉన్న పనులను పూర్తి చేయాలి - ప్రజావాణిలో జిల్లా కలెక్టర్



**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** శాఖల వారీగా తమ శాఖల పరిధిలో ఉన్న అన్ని పెండింగ్ పనులను పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్ అధికారులను ఆదేశించారు. తెలంగాణ ఎన్నికల నిర్వహణ తర్వాత సోమవారం ప్రజావాణి హాల్లో అదనపు కలెక్టర్ తిరుపతి రావు తో కలిసి ప్రజావాణి ఫిర్యాదులను కలెక్టర్ స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా అధికారులతో మాట్లాడుతూ వనపర్తి నియోజకవర్గంలో ఎన్నికలను సజావుగా నిర్వహించడంలో కృషి చేసిన అధికారులందరని శుభాకాంక్షలు తెలిపారు. ఎన్నికలు పూర్తి అయ్యాయని తిరిగిన పంచాయతీరాజ్, పార్లమెంట్ ఎన్నికలు వచ్చేవరకు ఆయా శాఖల్లో పెండింగ్ లో ఉన్న పనులన్నీ పూర్తి చేయాలని సూచించారు. ముఖ్యంగా ప్రజావాణి దరఖాస్తులు ఏమైనా ఉంటే వాటిని, కోర్టు కేసులు, బడ్జెట్ కు సంబంధించిన పనులు పరిష్కరించాలని సూచించారు. శాఖల్లో నిర్వహిస్తున్న ఫైళ్లు, రిజిష్టర్ లు ఇంకా కొత్తగా ఏమైనా రిజిస్టరు పెట్టెల్సిన వాటిపై సత్వర చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. శాఖాపరమైన పనుల్లో పునరంకితం కావాలని అదేసమయంలో పని నైపుణ్యత పెంచుకునే ప్రయత్నం చేయాలని తెలియజేశారు. ప్రజావాణి కి మొత్తం పది ఫిర్యాదులు వచ్చాయి. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ తిరుపతి రావు, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# మిడ్జిల్ ఎంపీపీ పై అవిశ్వాసం : ఆర్డీవోకు అవిశ్వాస పత్రాన్ని సమర్పించిన ఎంపీటీసీలు



**మిడ్జిల్ మేజర్ న్యూస్ :** మండల పరిషత్ అధ్యక్షుల పై సోమవారం ఆర్డీవో కార్యాలయంలో అవిశ్వాస తీర్మానం కొరకు అవిశ్వాస పత్రాన్ని ఆర్డీవోకు అందజేయడం జరిగింది భారత రాష్ట్ర సమితి పార్టీకి చెందినటువంటి ఎంపీపీ బరిగెల సుదర్శన్ మండల పరిషత్ అధ్యక్షులుగా గత ఎనిమిది నెలలుగా కొనసాగుతున్న క్రమంలో ఇతర పార్టీలకు చెందిన ఎంపీటీసీలు మాత్రం ముగ్గురు ఉన్నారు మెజారిటీ మాత్రం భారత రాష్ట్ర సమితి ఎంపీటీసీలే ఉన్నప్పటికీ బిఆర్ఎస్ ఎంపిటిసిలు ముగ్గురు కొత్తపల్లి ఎంపీటీసీ శంకరయ్య సింగం దొడ్డి ఎంపీటీసీ వసంత వెలుగొమ్ముల ఎంపిటిసి కాంతమ్మ కాంగ్రెస్ లో చేరడంతో వారి బలం ఆరుగురు ఎంపిటిసిలు కావడంతో ఆరుగురు కలిసి ఆర్డిఓ కు అవిశ్వాస పత్రాన్ని అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు అల్వాల్ రెడ్డి. ఎంపీటీసీలు గౌస్ నర్సింలు రాజారెడ్డి. సాయిలు తదితరులున్నారు.

# ఆధ్యాత్మిక ప్రాంతాలను పర్యాటక కేంద్రాలుగా తీర్చిదిద్దాం

## - పర్యాటక శాఖ ఉన్నతాధికారులతో మంత్రి జూపల్లి సమీక్ష



**పానగల్ మేజర్‌న్యూస్:** తెలంగాణ రాష్ట్రంలోని మరిన్ని ఆధ్యాత్మిక ప్రాంతాలను పర్యాటక కేంద్రాలుగా తీర్చిదిద్దుదామని అందుకోసం ప్రణాళికలు రూపొందించాలని పర్యాటక శాఖ అధికారులకు సంబంధిత శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ఆదేశించారు. సోమవారం తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో పర్యాటక శాఖ ఉన్నతాధికారులతో మంత్రి సమీక్ష సమావేశం నిర్వహించారు. గత ప్రభుత్వంలో పర్యాటక శాఖ ద్వారా రాష్ట్రంలో జరిగిన అభివృద్ధి కార్యక్రమాలు అందుకు సంబంధించిన నిధుల వివరాలను అధికారులను మంత్రి జూపల్లి అడిగి తెలుసుకున్నారు. సమీక్షా సమావేశంలో సంబంధిత శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ శైలజ రామయార్, స్టేట్ ఆర్ట్స్ గ్యాలరీ డైరెక్టర్ లక్ష్మి, టూరిజం డైరెక్టర్ నిఖిల, శిల్పారామం ప్రత్యేక అధికారి కిషన్ రావు, కల్చరల్ డైరెక్టర్ మామిడి హరికృష్ణ, ప్రత్యకధికారి మల్లేపల్లి లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపాలిటీలలో పన్నులు సకాలంలో వసూలు చేయాలి

## - జిల్లా అదనపు కలెక్టర్ మయాంక్ మిత్తల్



**మక్తల్,రూరల్ మేజర్ న్యూస్:** మున్సిపాలిటీల పరిధిలో అన్ని రకాల పన్నులు సకాలంలో వసూలు చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ మాయాంక్ మిత్తల్ మున్సిపల్ కమిషనర్లకు ఆదేశించారు. సోమవారం వీడియో కాన్ఫరెన్స్ ఛాంబర్ లో నారాయణపేట, మక్తల్, కోస్గి మున్సిపల్ కమిషనర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ మూడు మున్సిపాలిటీల పరిధిలో టాక్స్ రెంట్ కలెక్షన్లు ట్రేడ్ లైసెన్స్ పూర్తి చేయాలన్నారు. అలాగే ఇంజనీరింగ్ పనులను పూర్తి చేయాలన్నారు. ఎప్పటికప్పుడు నివేదిక పంపాలని కమిషనర్లను ఆదేశించడం అయినది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్లు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ బడులలో డ్రాప్ అవుట్ కాకుండా చూడాలి : డిఈఓ. రవిందర్




**మహబూబ్నగర్ విద్యావిభాగం మేజర్ న్యూస్ :** సోమవారం ఆర్ వి ఎం భవనంలో బడి బయట పిల్లల సర్వేపై ఎంఈఓ లకు, కాంప్లెక్స్ హెడ్మాస్టర్లకు, మండల నోడల్ ఆఫీసర్లకు, సీఆర్పీలకు అవగాహన సమావేశం నిర్వహించారు. సమావేశానికి అతిదిగా జిల్లా విద్యాశాఖ అధికారి ఎ. రవీందర్ పాల్గొన్నారు. డీఈవో మాట్లాడుతూ, బడి ఈడు బయట పిల్లలపై సర్వే 11 డిసెంబర్ నుండి జనవరి 10 తారీకు వరకు నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. సిఆర్పిలు నేటి నుంచి సర్వే మొదలెట్టవలసిందిగా ఆదేశించారు. కాంప్లెక్స్ హెడ్మాస్టర్ పూర్తి పర్యవేక్షణ చేయాలని తెలియజేశారు. మండల స్థాయిలో వివిధ అధికారులను కలుపుకొని పూర్తి చేయాలని తెలియజేశారు. కార్యక్రమంలో ఏ ఎం ఓ దుంకుడు శ్రీనివాస్,సి ఎం ఓ బాలు బైకాని యాదవ్ ,ఎ ఎస్ ఓ శ్రీకాంత్, నాగలక్ష్మి పాల్గొన్నారు.